News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక


Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :103 | ఖమ్మం | శుక్రవారం, మే 30, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## రాజీవ్ యువ వికాసంతో నైన నిరుద్యోగుల

# బతుకులు వికసించేనా



- జూన్ 2న లబ్ధిదారులకు చెక్కుల అందజేయనున్న రాష్ట్ర ప్రభుత్వం
- లబ్ధిదారుల విషయంలో అధికారులు సమన్యాయం పాటించేనా
- గత ప్రభుత్వం లాగే ఈ ప్రభుత్వం కూడా తమ వారికే లబ్ధి చేకూరేలా చేస్తుందా అని ఆవేదన వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులు

సీకే న్యూస్ వేములపల్లి(మిర్యాలగూడ) రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు జీవన ఉపాధి కల్పించడమే లక్ష్యంగ ఎంతో ప్రతిష్టాత్మకంగ ప్రవేశపెట్టిన పథకమే రాజీవ్ యువ వికాస పథకం.ఈ పథకం ఉద్దేశం రాష్ట్రంలోని అనేకమంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాలు రాక స్వయం ఉపాధి లేక బాధపడే వారికి వారి జీవన అభివృద్ధికి తోడ్పడడానికి ప్రవేశపెట్టిన పథకమే రాజీవ్ యువ వికాస పథకం.పథకం ప్రవేశపెట్టారే కానీ నిరుద్యోగులలో ఎన్నో అనుమానాలు అపోహాలు వ్యక్త పరుస్తున్నారు గతంలో కెసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చినటువంటి దళిత బంధు,బీసీ బందు వంటి పథకాలు తన పార్టీ కార్యకర్తలకు,తన బంధు గలానికే ఇచ్చారని ఈ ప్రభుత్వంలో కూడా అలాగే జరుగుతుందేమోనని ఆవేదనకు గురవుతున్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగ ఆవిర్భవించిన జూన్ రెండవ తారీకున లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న తరుణంలో రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు పెట్టుకున్న ప్రతి నిరుద్యోగులలో పేద,మధ్యతరగతి,వికలాంగులను మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగ గుర్తించి వారి విషయంలో సమన్యాయం పాటించి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.అలా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకంలో గత ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని అనుసరిస్తూ తన పార్టీ కార్యకర్తలకె,బంధుగలానికే లబ్ధి చేకూరేటట్టు చూస్తే ముమ్మందు రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నష్టపోయేటట్లు నిరుద్యోగులం ముందు ఉంటామని హెచ్చరించారు

వివరాలు 2లో..




## దమ్ముంటే పాక్ నుంచి బలూచిస్థాన్ వీడదీయండి

### ప్రధాని మోడీకి CM రేవంత్ సవాల్

- ట్రంప్ బెదిరింపులకు మోదీ తలొగ్గారన్న రేవంత్ రెడ్డి
- పాక్‌తో యుద్ధం మధ్యలోనే ఎందుకు ఆపారంటూ నిలదీత
- ఇందిరమ్మ ధైర్యం మోదీలో లేదని విమర్శలు
- దేశ ఆత్మగౌరవాన్ని ట్రంప్ కాళ్ల దగ్గర పెట్టాంటూ ఆగ్రహం



హైదరాబాద్: దివంగత ప్రధాని ఇందిరా గాంధీ పాకిస్థాన్?తో యుద్ధం చేసి.. బంగ్లాదేశ్‌ను ప్రత్యేక దేశంగా ఏర్పాటు చేశారని.. నీకు దమ్ముంటే దమ్ముంటే పాకిస్థాన్ నుంచి బలూచిస్థాన్?ను వీడిదీయాలని ప్రధాని మోడీకి సీఎం రేవంత్ రెడ్డి సంచలన సవాల్ విసిరారు. అలాగే.. ఆపరేషన్ సిందూర్ దాడుల సమయంలో పాకిస్థాన్ మన రాఫెల్ యుద్ధ విమానాలను ఎన్నింటిని కూల్చేసిందో లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు. ఏఐసీసీ పిలుపు మేరకు గురువారం (మే 29) టీపీసీసీ జైహింద్ యాత్ర చేపట్టింది. ఈ మేరకు మేడ్చల్ జిల్లా బాచుపల్లిలో జైహింద్ ర్యాలీ నిర్వహించారు.

వివరాలు 2లో..

## భారాసను.. భాజపాకు అప్పగించే కుట్ర

- నేను జైల్లో ఉన్నప్పుడు ఈ ప్రతిపాదన తీసుకొచ్చారు
- అప్పుడే బలంగా వ్యతిరేకించా
- మరి ఇప్పుడెందుకు అంత బలహీనత?
- పార్టీ బలోపేతం కోసం నేను రాసిన లేఖను లీక్ చేసిందెవరు?
- నన్ను మాటలంటున్న నాయకులు.. కేసీఆర్ నీడలో పనిచేశారే తప్ప వ్యక్తిగతంగా చేసిందేముంది?
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



"తెలంగాణ వనరులను దోచుకునే ప్రయత్నం చేస్తున్న భాజపాను కట్టడి చేయకుండా.. గంపగుత్తగా భారాసను ఆ పార్టీకి అప్పగించే ప్రయత్నం జరుగుతోందని నా భావన. నేను జైలులో ఉన్నప్పుడు ఇదే ప్రతిపాదనను నా వద్దకు తీసుకొచ్చారు. ఎట్టిపరిస్థితుల్లోనూ భారాసనే తెలంగాణకు శ్రీరామరక్ష అని చెప్పా. విలీనం చేయొద్దని ఆనాడు బలంగా కేసీఆర్‌ను కోరా. ఆరు నెలలు కాదు.. ఏడాదైనా జైలులో ఉంటా.. దయచేసి తొందరపాటు నిర్ణయం తీసుకోవద్దని ఆనాడు జైలు నుంచి వాదన వినిపించా. మరి ఇప్పుడెందుకు

వివరాలు 2లో..

## రాజారెడ్డి శతజయంతి... సమాధి వద్ద నివాళి కార్యక్రమానికి దూరంగా జగన్

- పులివెందులలోని రాజారెడ్డి ఘాట్ వద్ద కుటుంబ సభ్యుల నివాళి
- ప్రత్యేక ప్రార్థనలు చేసిన విజయమ్మ, షర్మిల
- తాత శతజయంతిని విజయవాడలో జరుపుకున్న జగన్



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తండ్రి, వైసీపీ అధినేత జగన్ తాత రాజారెడ్డి శతజయంతి నేడు. ఈ సందర్భంగా పులివెందులలోని డిగ్రీ కాలేజీ రోడ్డు సమీపంలో ఉన్న రాజారెడ్డి

వివరాలు 2లో..

## రేషన్ డీలర్లూ.. నమ్మకాన్ని నిలబెట్టండి

- జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ
- కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి: డీలర్లకు మంత్రి నాదెండ్ల సూచన
- ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టాలని రేషన్ డీలర్లకు పిలుపు
- దివ్యాంగులు, వృద్ధులకు వారి ఇంటివద్దే రేషన్ అందజేత
- విజయవాడలో ట్రయల్ రన్, సేవా శిబిరాన్ని పరిశీలించిన మంత్రి మనోహర్




రాష్ట్రంలో జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణా ల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీని తిరిగి ప్రారంభిం చనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని, రేషన్ డీలర్లు ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టి,

వివరాలు 2లో..

## పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు



ఖమ్మం: అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మంలో ప్రభుత్వ పథకాల అమలుతీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి ధాన్యం దిగుబడి

వివరాలు 2లో..

## మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు స్థానం కల్పించాలి

### కాంగ్రెస్ పెద్దలకు నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేల వినతి



రాష్ట్ర మంత్రివర్గంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఆరు స్థానాల్లో ఒకటి మాదిగలకు కేటాయించాలని ఆ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు మందుల సామేల్(తుంగతుర్తి), కవ్వంపల్లి సత్యనారాయణ(మానకొండూర్), అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ (ధర్మపురి), తోట లక్ష్మీకాంతరావు(జుక్కల్)లు కాంగ్రెస్ పెద్దలను కోరారు. ఇదే అంశంపై గురువారం దిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ల కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు

వివరాలు 2లో..

## అభివృద్ధితోపాటు సంక్షేమమే లక్ష్యం



- పారదర్శకంగా ప్రభుత్వ పథకాల అమలు
- ఎరువుల కొరత రాకుండా చూడాలి
- ఇందిరమ్మ ఇళ్లలో అర్హులకు న్యాయం జరగాలి
- ఉమ్మడి జిల్లాల సమీక్ష సమావేశాల్లో మంత్రులు

రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలతోపాటు సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తూ అర్హులకు ఫలాలు అందేలా చూడాలని అధికారులకు మంత్రులు స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుపై ఇన్‌ఛార్జి మంత్రుల జిల్లా పర్యటనలు గురువారం ప్రారంభమయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల నేపథ్యంలో ఇన్‌ఛార్జి మంత్రులు ఆయా జిల్లాలకు వెళ్లారు. వారితోపాటు జిల్లాల మంత్రులు, కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ధాన్యం కొనుగోళ్లు, భూభారతి, వానాకాలం పంటల సన్నద్ధత, ప్రజారోగ్యంపై

వివరాలు 2లో..

## మన జెండా పీకేస్తాం అన్నోళ్లు అడ్రస్ లేకుండా పోయారు



- కడపలో మహానాడు చివరి రోజు నారా లోకేశ్ ప్రసంగం
- వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందని తీవ్ర విమర్శలు
- సీబీఎన్ ఒక బ్రాండ్ అని, అభివృద్ధి, సంక్షేమం ఆయనతోనే సాధ్యమని వెల్లడి
- ప్రభుత్వ కొనసాగింపుతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని స్పష్టం

వివరాలు 2లో..

# దమ్ముంటే పాక్ నుంచి బలూచిస్థాన్ వీడదీయండి

- మొదటి పేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఈ ర్యాలీలో పాల్గొన్నారు. వీఎన్ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ నుంచి కేజీఆర్ కన్వెన్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం కేజీఆర్ కన్వెన్షన్ లో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మన భూభాగాన్ని చైనా అక్రమిస్తుంటే ప్రధాని మోడీ ఏం చేశారు. యుద్ధం అంటే ధైర్యం ఉండాలి. తంత్రం ఉండాలి. యుద్ధం చేయడమంటే మైకుల ముందు పెద్ద పెద్ద స్పీచులు ఇచ్చుడు కాదు.

1962లో ఇందిరాగాంధీ చైనాను ఓడించారు. అనాడు పాకిస్థాన్?తో యుద్ధం వేళ అమెరికా ప్రెసిడెంట్ ఇందిరాగాంధీని బెదిరించారు. కానీ గుండె ధైర్యంతో యూఎస్ ప్రెసిడెంట్?కు ఆమె ధీటైన జవాబిచ్చారు. భారత్ వైపు కన్నెత్తి చూస్తే బొంద పెడ్తామని హెచ్చరించారు. పహల్గాంలో అమాయకులను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారు. మన సార్వభౌమాధికారాన్ని ప్రశ్నించేలా ఉగ్రదాడి జరిగింది. దీంతో ఇందిరా గాంధీని ఆదర్శంగా తీసుకుని పాకిస్థాన్?తో యుద్ధం చేయాలని ప్రధాని మోడీని కోరాం. ఉగ్రవాదులొచ్చి దాడి చేస్తే రాజకీయాలకు అతీతంగా అంతా ఒక్కటయ్యాం.

భారతీయుల గుండెల్లో తూటాలు దించిన ఒక్కడు బతకొద్దని కోరాం. ఉగ్రవాదులను పెంచి పోషిస్తోన్న పాక్?ను ప్రపంచపటంలో లేకుండా చేయాలని విజ్ఞప్తి చేశాం. దేశ భద్రత విషయంలో మనమందరం ఒక్కటవ్వాలని అనుకున్నాం. ఇందులో భాగంగానే ఉగ్రదాడి తర్వాత కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇచ్చాం. పాక్?కు బుద్ధి చెప్పడానికి ఇదే సరైన సమయం అని చెప్పాం. యుద్ధం చేయమని ప్రధాని మోడీకి వీర తిలకం దిద్ది పంపాం. నాలుగు రోజుల తర్వాత ఏమైందో తెలియదు కానీ అర్థాంతరంగా యుద్ధాన్ని ఆపేస్తున్నట్లు ప్రకటించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులకు భయపడే మోడీ యుద్ధాన్ని ఆపేశారు. యుద్ధాన్ని ఆపేశారని ట్రంప్ ప్రకటన చేసేదాక ఎవరికీ తెల్వదు. 140 మంది భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర మోడీ తాకట్టు పెట్టారు. యుద్ధాన్ని ఆపాలనుకున్నప్పుడు అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదు..? బీజేపీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తోన్న తిరంగా ర్యాలీలో కాంగ్రెస్?ను విమర్శిస్తోంది. అసలు యుద్ధంలో ఏం సాధించారని తిరంగా ర్యాలీలు చేస్తున్నారు. చనిపోయిన సైనికుల పరిస్థితి ఏంటీ.. ఆ వివరాలు ఎందుకు చెప్పరు..? దేశ భద్రత విషయంలో ప్రధాని మోడీ సొంత విధానం పనికిరాదు. 140 కోట్ల మంది భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర మోడీ తాకట్టు పెట్టారు. పాక్ నుంచి పీవోకేను గుంజుకోవాలని మేం ముందు నుంచి చెప్తున్నాం. కానీ ఆ పని చేయడానికి ఎవరికీ భయపడ్డారు.. ఎవరికీ లొంగిపోయారు' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సైనికులకు అండగా ఉండటానికే జైహింద్ ర్యాలీ నిర్వహించామని పేర్కొన్నారు.

**ఆ నలుగురు ఉగ్రవాదులెక్కడ?: మీనాక్షి**

పహల్గాంలో అమాయకులపై దాడికి పాల్పడ్డ నలుగురు ఉగ్రవాదులు ఎక్కడున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ ప్రధాని మోదీని ప్రశ్నించారు. దేశమంతా కేంద్ర ప్రభుత్వానికి అండగా ఉంటే కాల్పుల విరమణ ప్రకటించి సందేహాలను పెంచారన్నారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను తెలిపిన సైన్యాధికారులు వ్యోమికా, సోఫియాలపై ప్రజలందరికీ విశ్వాసముంటే.. భాజపా మంత్రి.. సోఫియాపై అనుచిత వ్యాఖ్యలు చేశారని గుర్తుచేశారు. పహల్గాంలో ఉగ్రదాడులు జరిగే అవకాశాలున్నాయని దాడికి ఐదురోజుల ముందే నిఘావర్గాలు హెచ్చరించినా కేంద్రం ఎందుకు వేగంగా స్పందించలేదని ఏఐసీసీ ఎక్స్-సర్వీస్‌మెన్ సెల్ అధ్యక్షుడు కర్నల్ రోహిత్ చౌదరి అమిత్‌షాను ప్రశ్నించారు. 1948, 1967, 1971 సంవత్సరాల్లో సరిహద్దుల్లో యుద్ధం జరిగినప్పుడు అనుసరించిన వ్యూహాలనే ఇప్పుడూ అమలు చేసి ఉంటే పాక్‌కు బుద్ధి వచ్చేదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, విజయశాంతి, మాజీ ఎంపీలు వి.హనుమంతరావు, మధుయాష్కీగౌడ్, మాజీ ఎమ్మెల్యేలు కూన శ్రీశైలంగౌడ్, మైనంపల్లి హన్మంతరావు, కాంగ్రెస్ నాయకులు హరివర్ధన్‌రెడ్డి, సునీతారావు, పట్నం సునీతా మహేందర్‌రెడ్డి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. సభకు ముందు హైదరాబాద్‌లోని వీఎన్ఆర్ కళాశాల నుంచి కేజీఆర్ కన్వెన్షన్ సెంటర్ వరకూ కొనసాగిన జైహింద్ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహా కాంగ్రెస్ అగ్రనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారాసను.. భాజపాకు అప్పగించే కుట్ర

- మొదటి పేజీ తరువాయి

అంత బలహీనత? భారాసలో భాజపాకు కూడా కోవర్టులున్నట్లేనా? భాజపా నాయకులు హాస్పిటల్స్ ప్రారంభిస్తే పోయింది ఎవరు? ఈ అంశాలన్నీ మాట్లాడించాలా మరి?" అని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నేను అడిగేది ఒక్కటే.. పార్టీ బలోపేతం కోసం రాసిన లేఖను లీక్ చేసింది ఎవరు? నా దగ్గరకు కేసీఆర్ దూతలుగా వచ్చినవారు చెప్పనటువంటి అంశాలు చెప్పినట్టుగా రాయించింది ఎవరు?' అని నిలదీశారు. 'నేను కేసీఆర్ లాగా చాలా తిక్కదాన్ని. పదవులు, పైసలు అవసరం లేదు. ఆత్మగౌరవం, ఆత్మాభిమానం కోరుకుంటా. వెన్నుపోటు రాజకీయాలు చేయను" అని తెలిపారు. బంజారాహిల్స్‌లోని తన నివాసంలో కవిత గురువారం మీడియాతో పలు అంశాలపై ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. పరోక్షంగా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకొని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**కేసీఆర్‌కు నోటీసులిస్తే కార్యాచరణ ఏదీ..?**

"ప్రాణాలొడ్డి తెలంగాణను సాధించి, అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిన కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులిస్తే.. భారాస ఏం కార్యాచరణ తీసుకుంది? రాష్ట్రస్థాయిలో నిరసన తెలపొద్దా? కేవలం 'ఎక్స్'లో సందేశాలు పెట్టి చేతులు దులుపుకొంటే బాగుంటుందా? క్షేత్రస్థాయిలో ఉద్యమాలు ఎందుకు చేయలేకపోతున్నాం? అదే మరో నాయకుడికి నోటీసులొస్తే విపరీతంగా స్పందించారు. నేను పార్టీ వ్యతిరేక కార్యాచరణ చేస్తున్నట్లు కొంతమంది పెయిడ్ సోషల్ మీడియా కార్యకర్తలతో ఇంటి ఆడబిడ్డ మీద ఎటుపడితే అటు మాట్లాడిస్తే అది మర్యాదనా? భారాస రజతోత్సవ సంబురాలు అమెరికాలో ఎందుకు? ఇక్కడ ఎందుకు చేయడం లేదు?

**ఆ రోజే రాజీనామా చేస్తానన్నా..**

దిల్లీ లిక్కర్ పాలసీ వ్యవహారంలో నా మీద ఆరోపణలు వచ్చిన రోజే.. కేసీఆర్ వద్దకు వెళ్లి.. ఎమ్మెల్సీ పదవికి, పార్టీకి రాజీనామా చేస్తానని చెప్పా. 'నన్ను ఎదుర్కొనే దమ్ము లేక.. నీ మీద కుట్రపూరితంగా కేసు పెడుతున్నారు.. రాజీనామా చేయాల్సిన అవసరం లేదు' అని కేసీఆర్ వారించారు. నన్ను జైలుకు తీసుకెళ్లే సందర్భంలోనూ.. రాజీనామా చేయమంటారా? అని మరోసారి అడిగినా అవసరం లేదన్నారు. పార్టీలో కొందరు కుట్రపూరితంగా ఎంపీగా ఓడిస్తే.. మళ్లీ నాకు నిజామాబాద్ పార్లమెంటు ఇన్‌ఛార్జిగా ఇవ్వాలని కేసీఆర్‌ను కోరా. అప్పుడు ఆయన స్పందిస్తూ.. 'ఎమ్మెల్యేలు నీకు పనిచేయలేదని నాకు లేట్‌గా తెలిసింది.. కాబట్టి నీకు అదే జిల్లాలో ప్రొటోకాల్ ఉంటే.. సరిగ్గా పనిచేయగలుగుతావు' అని చెప్పి.. పాలసీ నిర్ణయం తీసుకొని ఎమ్మెల్సీ ఇచ్చారు తప్ప.. నేను ఏనాడూ పదవుల కోసం పనిచేయలేదు.

**ఆడబిడ్డపై ప్రతాపమా?**

తెలంగాణ ఉద్యమ సమయంలో నేను కడుపులో బిడ్డను పెట్టుకొని.. సైనికురాలిలాగా పనిచేశా. వ్యక్తిగతంగా అనేక కార్యక్రమాలు చేశా. కానీ, ఇప్పుడు నన్ను రకరకాల మాటలంటున్న నాయకులు.. కేసీఆర్ నీడలో పనిచేశారే తప్ప.. వ్యక్తిగతంగా వారు చేసిన కార్యక్రమం ఏముంది? నాపై మీ పెయిడ్ ఆర్టిస్టులతో ప్రతాపం చూపిస్తే.. నేను అసలే మంచిదాన్ని కాదు. మాట్లాడడం మొదలుపెడితే బాగుండదు. ఏమన్నా అంటే నువ్వు లేఖ ఎందుకు రాశావ్? అంటున్నారు. కేసీఆర్‌కు వందల లేఖలు రాశా. మా నాన్నకు నేను రాసుకుంటా.. మీకేం నొప్పి? సాధారణంగా లేఖను చదివిన తర్వాత కేసీఆర్ చించుతారు. కానీ, ఈ సారి నా కర్మ బాగోలేదో.. ఇంకెవరి కర్మ బాగోలేదో కానీ.. ఆయన చించకుండా అలా పెట్టారు. నేను పార్టీ అధ్యక్షుడికి రాయలేదు. మా నాన్నకే రాశా. లేఖలో ఏమైనా ఒక్క అంశమైనా తప్పుందా? దేశం వెలుపల మీడియా సెల్‌లు పెట్టుకొని.. అక్కడ్నుంచి దొంగదెబ్బ తీస్తామనే తెలివితేటలను బయటి వాళ్ల మీద ప్రయోగించండి.

**కేసీఆర్‌ను మోసేంత పెద్దోళ్లు అయ్యారా?**

కాంగ్రెస్ నాయకులతో కొందరు.. భాజపా నేతలతో కొందరు కలిసి ఉంటున్నారు. నాకు నీతులు చెప్పిన నాయకులు పెంచి పోషించిన పెట్టుబడిదారులు.. పార్టీకి పార్లమెంటు సభ్యులు అవసరమైనప్పుడు ఎక్కడికి పోయారు? నాయకుడిని కూడా మేమే మోస్తున్నామని కార్టూన్లు వేయించుకొని ప్రచారం చేసుకుంటారా? కేసీఆర్‌ను మోసేంత పెద్దోళ్లు అయిపోయారా? నాపై గత కొంతకాలంగా దుష్ప్రచారం చేస్తున్నా.. పార్టీ స్పందించలేదు. అదే మరో సీనియర్ నేతపై ఇలాంటి ప్రచారమే జరిగితే స్పందించారు. నాపై జరుగుతున్న దుష్ప్రచారంపై పార్టీ స్పందిస్తుందని ఆశిస్తున్నా. ఏదైనా విషయముంటే.. నేరుగా మాట్లాడాలి. మీడియాలోనే మాట్లాడుతామంటే.. నేను కూడా మీడియాలోనే మాట్లాడతా. నన్ను పార్టీ నుంచి బయటకు ఎవరు పంపుతారు? అంత సీన్ లేదు" అని కవిత వ్యాఖ్యానించారు.

# అభివృద్ధితోపాటు సంక్షేమమే లక్ష్యం

- మొదటి పేజీ తరువాయి

మంత్రులు జిల్లాల వారీగా సమీక్షించారు. అధికారులకు సలహాలు, సూచనలు అందించారు. తొలిరోజు ఉమ్మడి ఖమ్మం, కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఈ సమావేశాలు జరిగాయి.

**ఇందిరమ్మ ఇళ్లలో ఆలస్యం చేయొద్దు: పొంగులేటి**

హనుమకొండ కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి... మంత్రి కొండా సురేఖతో కలిసి సమీక్షించారు. ఆరు జిల్లాల కలెక్టర్లు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ధాన్యం కొనుగోళ్లు, మామునూరు ఎయిర్‌పోర్టు భూసేకరణపై ప్రధానంగా చర్చించారు. భూసేకరణను త్వరితగతిన పూర్తిచేసి ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ఆలస్యం అవుతోందంటూ కలెక్టర్లపై మంత్రి పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకం అమలులో సమస్యలేమిటని, పనితీరు మార్చుకోకుంటే ఇబ్బందులు పడతారంటూ హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రంలోగా లబ్ధిదారుల జాబితాలను ఎమ్మెల్యేలకు అందివ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. మంజూరైన ఇళ్ల గ్రౌండింగ్ జూన్ 6వ తేదీలోగా జరగాలని స్పష్టం చేశారు. ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల్లో వర్షాలతో తడుస్తున్న ధాన్యాన్ని వెంటనే తరలించాలని అధికారుల్ని మంత్రి ఆదేశించారు.

**రాజీవ్ వికాసానికి బ్యాంకర్లు సహకరించాలి: శ్రీధర్‌బాబు**

కొంగరకలాన్‌లోని రంగారెడ్డి కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీధర్‌బాబు... అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డితో కలిసి రాజీవ్ యువవికాసం, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి, ఖరీఫ్ సన్నద్ధతపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాజీవ్ యవవికాసంలో లబ్ధిదారులకు బ్యాంకర్ల నుంచి 'సిబిల్' స్కోర్ వంటి సాంకేతికంగా సమస్యలు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. భూభారతిని జూన్ మూడు నుంచి అన్ని మండలాల్లో అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో 17,440 ఇళ్లను మంజూరు చేయగా 4,084 ఇళ్ల గ్రౌండింగ్ పూర్తయినట్లు కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు.

**ప్రజారోగ్యానికి మరిన్ని నిధులు: భట్టి**

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ఖమ్మం కలెక్టరేట్‌లో ప్రభుత్వ పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఖమ్మం, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు... ప్రభుత్వ పథకాల అమలు తీరు, లక్ష్యాలపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం అంశాల వారీగా అధికారులతో మంత్రులు సమీక్షించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించకుండా ప్రత్యేక బృందాలను నియమించాలని పోలీసు అధికారులకు సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజారోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగారు. జిల్లా కేంద్రాల్లోని ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, వైద్య సదుపాయాల కల్పనకు మరిన్ని నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన మొత్తం 885 ఇళ్ల నిర్మాణాల్లో 486 నిర్మాణాలు ప్రారంభం అయ్యాయని అధికారులు వివరించారు. మిగిలిన లబ్ధిదారులంతా ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా చూడాలని, అవసరమైన వారికి బ్యాంకులు, మహిళా సంఘాల నుంచి రుణాలు ఇప్పించాలని మంత్రులు సూచించారు.

**కలెక్టర్లే బాధ్యత వహించాలి: ఉత్తమ్**

కరీంనగర్ కలెక్టరేట్‌లో జరిగిన ఉమ్మడి జిల్లా సమావేశంలో పథకాల పురోగతిపై ఇన్‌ఛార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి... జిల్లా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి సమీక్షించారు. ధాన్యం కొనుగోళ్లు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, భూభారతి, వానాకాలం పంట సన్నద్ధతపై అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. అంశాలవారీగా పురోగతిని కలెక్టర్లు మంత్రులకు వివరించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఎక్కడైనా అర్హులకు అన్యాయం జరిగితే అధికారులపై చర్యలు తీసుకుంటామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. జిల్లాల కలెక్టర్లు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కనిపిస్తున్న పురోగతిని ఆయన ప్రశంసించారు. అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులివ్వాలని ఎమ్మెల్యేలు కోరగా.. వాటి ప్రతిపాదనలు పంపాలని ఇంజినీరింగ్ అధికారులను ఉత్తమ్ ఆదేశించారు. జిల్లాలవారీగా ఎరువుల నిల్వలపై కలెక్టర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

**లబ్ధిదారులను ప్రోత్సహించండి: జూపల్లి**

నిజామాబాద్‌లో జరిగిన సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు... ఉమ్మడి జిల్లాలోని ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి, రాజీవ్ యువవికాసంపై సమీక్షించారు. ధాన్యం సేకరణలో నిజామాబాద్ జిల్లా ముందంజలో ఉండటంపై అధికార యంత్రాంగాన్ని ప్రశంసించారు. ధాన్యం సేకరణ లక్ష్యం 8 లక్షల టన్నులైతే ఇప్పటికే 8.21 లక్షల టన్నులు సేకరించామని, 3,569 మందికి ఇళ్లను మంజూరు చేస్తే 991 మంది పనులు ప్రారంభించారని అధికారులు వివరించారు. ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక, మొరం అందుబాటులో ఉండేలా చూడాలని, నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని పక్కాగా అమలు చేసి, నిరుద్యోగులకు బాసటగా నిలవాలన్నారు.

## పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు

- మొదటి పేజీ తరువాయి

రికార్డు స్థాయిలో వచ్చిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా రానంత ధాన్యం దిగుబడి వచ్చిందని తెలిపారు. "రికార్డు స్థాయిలో వస్తే.. అంతే స్థాయిలో సేకరిస్తున్నాం. సన్న వడ్లకు బోనస్ ఇవ్వడంలో ఎలాంటి లోపాలు జరగవద్దు. పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు. పేదల ఇంటి నిర్మాణానికి గత భారాస ప్రభుత్వం కూడా రూ.5 లక్షలు ప్రకటించింది. కానీ పదేళ్లలో ఒక్కరికి కూడా ఇవ్వలేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి. పూర్తిస్థాయిలో భూభారతి అమలుకు సిద్ధం అవుతున్నాం. ధరణిని రద్దు చేస్తామని ఎన్నికల అజెండాలోనే పెట్టాం" అని భట్టి విక్రమార్క తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు స్థానం కల్పించాలి

- మొదటి పేజీ తరువాయి

ఇక్కడి తెలంగాణభవన్‌లో విలేకరులతో మాట్లాడారు. "2011 జనాభా లెక్కల ప్రకారం మాదిగలు 33 లక్షల మంది ఉన్నారు. తాజా లెక్కల ప్రకారం ఆ సంఖ్య రెట్టింపైంది. ఇంతజనాభా ఉన్న వర్గానికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలి. మాకు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఏకపక్ష విజయాలు సాధ్యమవుతాయి" అని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మరో ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ... "రాష్ట్ర నాయకుల సలహా మేరకే దిల్లీకొచ్చి వినతిపత్రం సమర్పించాం" అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ... "30 సంవత్సరాలుగా నానుతూ వచ్చిన ఎస్సీ వర్గీకరణ సమస్యపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గ ఉపసంఘంతోపాటు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటుచేసి వేగంగా న్యాయంచేశారు. అలాగే మంత్రివర్గ విస్తరణలోనూ న్యాయం చేయాలని కోరుతున్నాం" అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ... "మాదిగలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలన్న ఎజెండాతో అధిష్ఠానాన్ని కలవడానికి వచ్చాం" అని వివరించారు.

## మన జెండా పీకేస్తాం అన్నోళ్లు అడ్రస్ లేకుండా పోయారు

తెలుగుదేశం పార్టీ జెండా పీకేస్తామని, పార్టీని లేకుండా చేస్తామని అన్నవారు ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కడపలో జరిగిన మహానాడు వేదికగా ఆయన మాట్లాడుతూ, వై నాట్ 175 అన్నవారికి ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఎదుర్కొన్న సవాళ్లను, కార్యకర్తల త్యాగాలను స్మరించుకుంటూ, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రగతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

**మాస్ జాతర అదిరిపోయింది!**

తిరుమల తొలిగడప దేవుని కడప... ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయం, అమీన్ పీర్ దర్గా, మరియాపురం చర్చి నెలకొన్న పుణ్యభూమి కడప. పౌరుషం, ఆత్మీయతలను కలగలిపి మహిళలను గౌరవించి గొప్పనేల కడప. కడప మాస్ జాతర మహానాడు అదిరిపోయింది. పౌరుషాల గడ్డపై పసుపు సైన్యం గర్జించింది, దేవుని గడప కడపలో పసుపు పండగ జరుపుకోవడం మన అదృష్టం. 2024లో మాస్ విక్టరీ సాధించాం, రికార్డులు బద్దలు కొట్టాం... చరిత్రను తిరగరాసాం. 94 పర్సెంట్ స్ట్రైక్ రేట్...164 అవుటాఫ్ 175. ఇది కేవలం రికార్డ్ కాదు ఆల్ టైం రికార్డ్. ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాటుదెబ్బ. జెండా పీకేస్తాం అన్నారు ... పార్టీ కార్యాలయానికి టు లెట్ బోర్డు పెట్టుకున్నారు. పార్టీ లేకుండా చేస్తామన్నోళ్లు అడ్రెస్స్ లేకుండా పోయారు. వై నాట్ 175 అన్నారు ... ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. మన బొమ్మలు పెట్టి బాక్సింగ్ చేసారు... ఎన్నికల్లో ప్రజలు ఫుట్ బాల్ ఆడుకున్నారు. ఏ తప్పు చేయని మన అధినేతను అరెస్ట్ చేసారు... ప్రజలు వాళ్ళ నాయకుడిని ప్యాలస్ లో పెట్టి తాళం వేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి, గౌరవ మంత్రులు, గౌరవ ఎమ్మెల్యేలు, 82 బ్యాచ్ సీనియర్ నాయకుల దగ్గర నుండి 2025 బ్యాచ్ జూనియర్లకు, ప్రజలకు, అందరి కంటే ముఖ్యం, ఎత్తిన జెండా దించకుండా, మడమ తిప్పకుండా తెలుగుదేశం పార్టీకి కాపలా కాస్తున్నప్రాణసమానమైన కార్యకర్తలకు నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.

**దేవుని గడప సాక్షిగా ప్రజలకు 4ప్రశ్నలు**

దేవునికడప సాక్షిగా ఇక్కడి ప్రజలను నాలుగు ప్రశ్నలను అడగాలనుకుంటున్నా. 1). తల్లిని చెల్లిన మెడబట్టి బయటకు గెంటిదెవరు? 2). సొంత బాబాయిని గొడ్డలిపోటుతో లేపేసిందెవరు? 3). జె-బ్రాండ్స్ తో పేదల రక్తం తాగిందెవరు? 4). బల్లకింద రెడ్ బటన్ నొక్కి ప్రజలను బాదిందెవరు?

**సీబీఎన్ అంటే ఒక బ్రాండ్**

తెలుగు వారిని ప్రపంచ పటంలో పెట్టింది మన బ్రాండ్ సీబీఎన్. అప్పుడు ఐటీ... ఇప్పుడు ఏఐ. అప్పుడు హైటెక్ సిటీ... ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీ. అప్పుడు సైబరాబాద్... ఇప్పుడు అమరావతి. అప్పుడు రూ.200 పెన్షన్ ను రూ. రెండు వేలు చేసింది మన సీబీఎన్... ఇప్పుడు పెన్షన్ ను రూ.నాలుగు వేలు చేసింది కూడా మన సీబీఎన్. అన్న క్యాంటిన్లు, డ్వాక్రా, దీపం, పేదల చిరునవ్వు మన సీబీఎన్. సీబీఎన్ అంటే డెవెలప్మెంట్, సీబీఎన్ అంటే సంక్షేమం, సీబీఎన్ అంటే మానవత్వం. మన నాయకులు ట్రెండ్ ఫాలో అవ్వరు ట్రెండ్ సెట్ చేస్తారు. సినిమా స్క్రీన్ అయినా పొలిటికల్ స్క్రీన్ అయినా ఆయనే లెజెండ్. ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం. ఆయనే రాముడు, ఆయనే క ృష?డు, ఆయనే భీముడు, ఆయనే అర్జునుడు, ఆయనే కరు?డు, ఆయనే ప్రజల గుండెల్లో దేవుడు.

**కూటమి అన్న తర్వాత చిన్న చిన్న సమస్యలు ఉండడం సహజం!**

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివ ృద్ధి చేస్తున్నారు. ప్రధాని మోదీ మన రాష్ట్రానికి పూర్తి సహకారం అందిస్తున్నారు. మనం అడిగిన ప్రతి కోరిక తీరుస్తున్నారు. మనకు అహంకారం ఉండకూడదు, అహంకారం విర్రవీగిన గత పాలకుల 151 సీట్లు 11 అయ్యాయి. అందుకే నేల మీద ఉండి ప్రజలకు సేవ చెయ్యాలి. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్టు పనిచేయాలి. చిన్న కుటుంబంలోనే సమస్యలు ఉంటాయి. కూటమి అన్న తరువాత చిన్న చిన్న సమస్యలు ఉండటం సహజం. ఇగోలు పక్కన పెట్టి అందరిని కలుపుకొని పనిచేయాలి. రాసి పెట్టుకోండి విడాకులు ఉండవు. రాష్ట్రం బాగుపడాలి, ప్రజలు సంతోషంగా ఉండాలి అంటే మనం కలిసి ఉండాల్సిందే.. అని నారా లోకేశ్ వివరించారు.

## రాజారెడ్డి శతజయంతి... సమాధి వద్ద నివాళి కార్యక్రమానికి దూరంగా జగన్

- మొదటి పేజీ తరువాయి

ఘాట్ వద్ద కుటుంబ సభ్యులు నివాళి అర్పించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ విజయమ్మ, వైఎస్ షర్మిల తదితరులు పాల్గొన్నారు. అనంతరం పులివెందులలోని సీఎస్ఐ చర్చిలో రాజారెడ్డి శతజయంతి కేకును కట్ చేసి అక్కడున్న వారందరికీ అందించారు. చర్చిలో కూడా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మరోవైపు తన తాత రాజారెడ్డి ఘాట్ వద్ద నివాళి కార్యక్రమానికి వైసీపీ అధినేత జగన్ దూరంగా ఉన్నారు. ఈరోజు ఆయన తన తాత శతజయంతిని విజయవాడలోని నిర్మల శిశు భవన్ లో తన భార్య భారతితో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారితో పాటు జగన్ మేనత్త విమలారెడ్డి కూడా ఉన్నారు. పిల్లలతో కలిసి వీరు కేక్ కట్ చేశారు.

## రేషన్ డీలర్లూ.. నమ్మకాన్ని నిలబెట్టండి

- మొదటి పేజీ తరువాయి

కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరుకులు పంపిణీ చేయాలని ఆయన కోరారు. జూన్ 1న పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు చెప్పారు.

క్షేత్రస్థాయిలో జరుగుతున్న సన్నాహాలను పరిశీలించేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం విజయవాడలో పర్యటించారు. మధురానగర్‌లోని 218వ నంబర్ రేషన్ దుకాణంలో నిర్వహించిన ట్రయల్ రన్‌ను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పౌరసరఫరాల శాఖ ఏర్పాటు చేసిన చౌకధరల దుకాణాల ఈ-పాస్, వెయింగ్ మెషీన్ల సేవా శిబిరాన్ని పౌరసరఫరాల కమిషనర్ సౌరభ్ గౌర్‌తో కలిసి మంత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విజయవాడ డివిజన్ రేషన్ డీలర్లతో మంత్రి మనోహర్ మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అందుకే రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీని మళ్లీ చేపడుతున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు వారి ఇళ్ల వద్దకే రేషన్ సరుకులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. "గతంలో రేషన్ డీలర్లు కార్డుదారుల కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉండి సేవలు అందించారు. ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో, మనసుపెట్టి పనిచేసి కార్డుదారులకు గౌరవంగా సేవలు అందించాలి," అని మంత్రి సూచించారు. ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, ఆదివారాల్లో కూడా రేషన్ దుకాణాలు తెరిచి ఉంచి సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఐదో తేదీలోపే దివ్యాంగులు, వయోవృద్ధులకు ఇంటివద్దకే సరుకులు చేరేలా డీలర్లు చొరవ చూపాలని కోరారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం ద్వారా కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడవచ్చన్నారు. ఒకవేళ సాంకేతిక సమస్యలు తలెత్తినా, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల పంపిణీ ఆగకుండా చూడాల్సిన బాధ్యత డీలర్లపై ఉందని ఆయన స్పష్టం చేశారు.

## ధాన్యం కొనుగోళ్లకు బస్తాల కొరత రానీయొద్దు..

- అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి
- కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి




**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** యాసంగి సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోళ్లకు ఎక్కడ కూడా గోనె సంచుల కొరత రానీయవద్దని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఖమ్మంలోని కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశానికి హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా ఇన్ చార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, డాక్టర్ మట్టా రాగమయి, రాందాస్ నాయక్, కలెక్టర్లు ముజమ్మిల్ ఖాన్, జితేష్.వీ పాటిల్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఎస్పీ రోహిత్ రాజ్ దితరులు ప్రసంగించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రసంగిస్తూ.. జిల్లాలో ఇప్పటికే ధాన్యం కొనుగోళ్లు పూర్తి కానుండడం పట్ల అధికారులను అభినందించారు. ఇంకా ఏమైనా కొద్దిస్థాయిలో మిగిలి ఉన్నా, ఇటీవలి వర్షాలకు తడిసిన ధాన్యం ఉన్నా రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా.. పూర్తిస్థాయిలో గోనె సంచులు అందుబాటులో ఉంచి కాంటాలు పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి.. గ్రామాల్లో అర్హులైన నిరుపేదలనే ఎంపిక చేయాలని, ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తున్నప్పుడు ఇంటి నిర్మాణ దశలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 2023 లో కాంగ్రెస్ విజయం యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ యూత్ కార్యకర్తలదే.

- జిల్లా నాయకులు దేగల అంజయ్య.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 29.** వలిగొండ యాదాద్రి :కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ నీకాలస్ ఉండడం వలన 2014 అసెంబ్లీ ఎన్నికల్లో చావు దెబ్బతిన్న కాంగ్రెస్ పార్టీ 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ ఉండడం వలన తిరిగి తెలంగాణా లో కాంగ్రెస్ జెండా ఎగురావేసినాము తొమ్మిదిన్నర సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీని వదిలేసి తెరాస బీజేపీ తిరిగి వచ్చిన నాయకులే కాంగ్రెస్ పార్టీలో ఆధిపత్యం చెలాయుస్తున్నారు వీళ్లందరిని త్వరలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి దృష్టికీ తీసుకవెళ్లుతాము అదే విధాంగా తెలంగాణా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారి దృష్టికీ తీసుకవెళ్లుతాము అని కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు దేగల అంజయ్య యాదవ్ విలేకరుల సమావేశం లో అన్నారు

# సింగరేణి కాలరీస్ కంపెనీనాణ్యత ప్రమాణాలు పెంచి వినియోగదారులను నిలుపుకోవాలి.

- నూతన గనులను సాధించుకోవడానికి కృషి చేయాలి.
- పని సంస్కృతిలో మార్పునకు కార్మిక సంఘాల సహకారం తీసుకోవాలి.
- కోలిండియా, సింగరేణి పై కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కీలక సమీక్ష.
- పాల్గొన్న కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ కిషన్ రెడ్డి, బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 29,**రానున్న రోజుల్లో ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించే విషయంలో ప్రభుత్వ బొగ్గు సంస్థలు డిమాండ్కు తగినట్టుగా నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసేలా సమాయత్తపరిచేందుకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నడుం కట్టింది. ఇందులో భాగంగా కోలిండియా సహా సింగరేణిపై కీలక సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గింపు, నాణ్యత, సరఫరా తదితర అంశాల్లో ఎదురవుతున్న సవాళ్లు, వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై కీలక దిశా నిర్దేశం చేసింది.

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన ఢిల్లీ నుంచి జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి తరఫున సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ హైదరాబాద్ సింగరేణి భవన్ నుండి ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఎన్.బలరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ప్రగతి, భవిష్యత్తు ప్రణాళికలు తదితర అంశాలపై కూలంకశంగా వివరించారు.

ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల జీతాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి ఖర్చు గణనీయంగా తగ్గించాలన్నారు. ఇందుకోసం కార్మిక సంఘాల సహకారాన్ని తీసుకోవాలని, పని సంస్కృతి మెరుగుపరచాలని సూచించారు. అలాగే ఉత్పత్తి ఖర్చు తగ్గింపునకు సింగరేణి అధికారులు మరియు బొగ్గు మంత్రిత్వ శాఖ నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీ ప్రత్యక్షంగా క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతుందని, కమిటీ చేసే ఆచరణాత్మక సూచనలను వెంటనే అమలు జరిపి ఉత్పత్తి ఖర్చును తగ్గించాలని సూచించారు. వినియోగదారులు సింగరేణి సంస్థకు దూరం కాకుండా ఉండాలంటే నాణ్యతపై కూడా గట్టి దృష్టి పెట్టాలన్నారు.

బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ మాట్లాడుతూ... బొగ్గు సంస్థల మనుగడకు కొత్త గనులను పెంచుకోవడం అత్యంత అవసరమని, అలాగే ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ద్వారా వినియోగదారులకు బొగ్గు ధర అందుబాటులోకి తీసుకురావొచ్చని, దీంతో అంతిమంగా విద్యుత్ ఉత్పత్తి వ్యయం కూడా తగ్గి ప్రజలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ఆయన కోల్ ఇండియా గనులతో పాటు సింగరేణి గనుల పనితీరును, సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించారు. సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ రావు (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు (పి అండ్ పి, పా), ఈడీ ఎస్డీఎం.సుభాని తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- , రైతు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్.
- ఏ గ్రేడ్ మద్దతుధరను కల్పించాలి.
- బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు.
- జిజేఆర్ రాష్ట్ర యూత్ నాయకులు, కీసరి కిరణ్ రెడ్డి సంఘం గ్రామం..



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 29.** కీసరి కిరణ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తడిసిన వరి ధాన్యం ఐకేపి సెంటర్ల నుండి త్వరగా తరలించాలని, ఆరు కాలం కష్టపడి రైతులు వరి ధాన్యం పండించి వరి పొలాలను కోసి, గవర్నమెంట్ నిర్ధారించిన తేమ శాతం వచ్చే వరకు ఎండబోసి వరికుప్పలు పోసి నెలలు దాటిన ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వరి ధాన్యాన్ని ప్రభుత్వం తరలించడం లేదు. అధికారులు కావచ్చు స్థానిక ఎమ్మెల్యే కావచ్చు కేవలం మాటల వరకే వరి ధాన్యాన్ని త్వరగా తరలిస్తామంటున్నారే తప్పఆ మాటలు చేతలల్లో చూపడం లేదు ఇటీవల కురిసిన అకాల వర్షం కారణంగా కష్టపడి పండించిన రైతుల వరి ధాన్యం తడవడం అకాల వర్షంరైతులను నిండా ముంచిందని, తీరని నష్టాన్ని మిగిల్చిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తేమ శాతాన్ని తగ్గించేందుకు రోడ్లపై ఆరబెట్టిన వరి ధాన్యం ఇటీవల కురిసిన అకాల వానలకు తడిసిపోవడంతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఐకేపి కేంద్రాలలో తడిసినా ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని వాపోతున్నారు.ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి తడిసిన ధాన్యాన్ని బేశరతుగా కొనుగోలు చేసి, రైతులకు న్యాయం చేయాలని మీడియాతో మాట్లాడినారు.

## తడిసినన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తిగా కొనుగోలు చేయాలి.

- ఏ గ్రేడ్ మద్దతుధరను కల్పించాలి.
- బిజెపి పార్టీ జిల్లా కిసాన్ మోర్చా మాజీ ఉపాధ్యక్షులు మంద నరసింహ ముదిరాజ్ సంఘం గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 29.** మీడియాతో మాట్లాడుతూ

తడిసిన వరి ధాన్యం ఐకేపి సెంటర్ల నుండి త్వరగా తరలించాలని, ఆరు కాలం కష్టపడి రైతులు వరి ధాన్యం పండించి వరి పొలాలను కోసి, గవర్నమెంట్ నిర్ధారించిన తేమ శాతం వచ్చే వరకు ఎండబోసి వరికుప్పలు పోసి నెలలు దాటిన ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వరి ధాన్యాన్ని ప్రభుత్వం తరలించడం లేదు. అధికారులు కావచ్చు స్థానిక ఎమ్మెల్యే కావచ్చు కేవలం మాటల వరకే వరి ధాన్యాన్ని త్వరగా తరలిస్తామంటున్నారే తప్పఆ మాటలు చేతలల్లో చూపడం లేదు ఇటీవల కురిసిన అకాల వర్షం కారణంగా కష్టపడి పండించిన రైతుల వరి ధాన్యం తడవడం అకాల వర్షంరైతులను నిండా ముంచిందని, తీరని నష్టాన్ని మిగిల్చిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తేమ శాతాన్ని తగ్గించేందుకు రోడ్లపై ఆరబెట్టిన వరి ధాన్యం ఇటీవల కురిసిన అకాల వానలకు తడిసిపోవడంతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఐకేపి కేంద్రాలలో తడిసినా ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని వాపోతున్నారు.ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి తడిసిన ధాన్యాన్ని బేశరతుగా కొనుగోలు చేసి, రైతులకు న్యాయం చేయాలని మీడియాతో మాట్లాడినారు.

## పాల్వంచ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో కిన్నెరసాని లో మంత్రి సీతక్కకు సన్మానం.



- పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 29,** పాల్వంచ మండలం పరిధిలోని కిన్నెరసాని లో ఆదివాసి శిక్షణా తరగతుల సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ,స్త్రీ శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు గురువారం కిన్నెరసానిలో ఆదివాసి అవగాహనలి కార్యక్రమము అనంతరం రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు ఆమెను శాలువా, బొకేలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణ, మండల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెలిగ మహేష్, పైడిపల్లి మహేష్, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్దికిషోర్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, ఎస్.కె చాంద్ పాషా, కాపర్తి వెంకటాచారి, చింత నాగరాజు, అడ్వకేట్ శివారెడ్డి, ఉండేటి శాంతి వర్ధన్, వాసుమల్లసుంద్రావు, డిష్ నాగేశ్వరరావు, సాంబయ్య, ఎర్రంశెట్టి మధు, మాలోత్ కోటి నాయక్, హెచ్ మధు, సందు ప్రభాకర్, ఎస్కె బాషా కొత్తపల్లి రవి, కటుకూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది.

**కిన్నెరసానిలో గిరిజనుల శక్తిని చాటిన శిక్షణ తరగతులు.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 29,**ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ శిక్షణ తరగతులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిన్నెరసానిలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సామజిక వర్గానికి చెందిన మంత్రివర్యులు ధనసరి సీతక్క (అనసూయ) ఆదివాసీ శాసనసభ్యులు గిరిజన ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.

ఈ తరగతుల్లో అశ్వారావుపేట శాసనసభ్యులు గిరిజన నాయకుడు జారె ఆదినారాయణ ఆదివాసీ సమాజాన్ని ఉద్దేశించి చేసిన ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఆదివాసీల పట్ల ఆయనకున్న గౌరవం అభిమానం ఆయన మాటల్లో తేటతెల్లమైంది ఆదివాసీ హక్కులు వారి అభివృద్ధి ప్రభుత్వం అందిస్తున్న పథకాల సద్వినియోగంపై ఆయన స్పష్టంగా మాట్లాడారు ప్రజలలో అవగాహన పెరిగేలా నూతన ఆత్మవిశ్వాసం కలిగేలా ఆయన ప్రసంగం సాగింది జారె ఆదినారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ఆదివాసీ సమాజం అభివృద్ధి చెందాలంటే విద్య ఆరోగ్యం భూమిహక్కులు ఉద్యోగావకాశాలు స్వయం ఉపాధి అవకాశాలను ప్రభుత్వం అందిస్తున్న పథకాల ద్వారా అందిపుచ్చుకోవాలన్నారు. ఈ శిక్షణ తరగతులు ఆదివాసీ నాయకత్వానికి బలాన్నిస్తాయన్నారు ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ శిక్షణ తరగతులు నాయకులకు మరింత బాధ్యతను పెంచుతాయన్నారు..



# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలి.....

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా
- వానాకాలం ముందస్తు సాగుకు రైతులను సన్నద్ధం చేయాలి
- వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు
- నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వర్షాకాల ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక, వ్యవసాయ శాఖ ముందస్తు సాగుపై ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్ లు, జిల్లా అధికారులతో సమీక్షించిన డిప్యూటీ సీఎం, మంత్రులు




**సికె న్యూస్ ప్రతినిధిఖమ్మం, మే-29:** ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

గురువారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వర్షాకాల ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక, వ్యవసాయ శాఖ ముందస్తు సాగు వంటి పలు అంశాలపై ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లతో కలిసి సమీక్షించారు.

సమీక్ష లో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాల కారణంగా రైతులు పెట్టే లక్షల రూపాయల పెట్టుబడి, వారి కష్టం వృధా అవుతుందని అన్నారు. నకిలీ విత్తనాలు అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అవసరమైన సహకారం తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మే వారికి పుట్టగతులు లేకుండా చేయాలని అన్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు కూడా పూర్తి చేశామని అన్నారు. 5 లక్షల రూపాయలతో పేదలకు ఇండ్లు కట్టించే పథకం దేశంలో ఎక్కడా లేదని, ఒకేసారి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం చాలా సాహసోపేతమైన నిర్ణయమని అన్నారు. 22 వేల 500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలని అన్నారు.

మనిషికి భూమికు ఉన్న అనుబంధం గత ప్రభుత్వం ధరణి పేరుతో చాలా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. భూ భారతి చట్టంతో ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పిస్తూ మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు.

జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందే వివిధ పథకాలు వివరించాలని అన్నారు. ఉదయం జాతీయ పతాకావిష్కరణతో పాటు సాయంత్రం అసెంబ్లీ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో వేడుకలు నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

త్రాగునీటి సరఫరా ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఆసుపత్రి నిర్వహణ పకడ్బందీ ఉండాలని, అవసరమైన మందుల స్టాక్ పంపుతున్నామని, ప్రతి నెలా ఆరోగ్య శ్రీ, డ్రగ్స్ చెల్లింపులు పూర్తి చేస్తున్నామని అన్నారు.

సమీక్ష లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖల మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాల పై తీసుకుంటున్న చర్యలు వెంటనే పత్రికలు, మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ర్యాండమ్ గా చెక్ చేయాలని, అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు చేరాలని మంత్రి సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల ప్రోసిడింగ్స్ మంజూరు చేయడంతో పాటు నిర్మాణ పనులు పురోగతిని కూడా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు బాగా జరుగుతున్నాయని, ఈ సంఖ్య మరింత పెరగాలని అన్నారు. రుతుపవనాలు ముందుగా వచ్చిన నేపథ్యంలో వానాకాలం పంట సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టాలని అన్నారు. రాష్ట్రంలోని పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం పనులు 200 కోట్లతో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.

సమీక్ష లో వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఎరువుల, విత్తనాల కొరత రాకుండా జిల్లాలో పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉంటుందని అన్నారు. స్టాక్ వివరాలను రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ ప్రతి మండలంలో అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ అందుబాటులో ఉండాలని అన్నారు.

సమీక్ష లో రెవెన్యూ , హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, అసైన్మెంట్ భూములలో పోజిషన్ లో ఉన్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన ఉందని, వీటికి సంబంధించి ప్రతిపాదనలు ఉంటే సమర్పించాలని అన్నారు. సాదా బైనామా సంబంధించి ప్రభుత్వ భూములకు కూడా కొంతమంది దరఖాస్తులు చేసుకున్నారని, వీటిని తక్షణమే తిరస్కరించాలని మంత్రి ఆదేశించారు.

హై కోర్టు నుంచి స్టే తొలగిన వెంటనే అర్హత ఉన్న సాదా బైనామాలను పరిష్కరిస్తామని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని మంత్రి ఆదేశించారు.

దేశంలో ఎక్కడా పేదలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వడం లేదని, లబ్దిదారులను పూర్తి పారదర్శకంగా, నిరు పేదలను ఎంపిక చేయాలని అన్నారు. ఒత్తిడులకు లోనై అనర్హులకు ఎక్కడైనా ఇండ్లు మంజూరు చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పెట్టుబడి సొమ్ము లేకపోతే మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. జూన్ 10 లోపు పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేసిన ఇండ్లు గ్రౌండింగ్ పూర్తి కావాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం అవసరమైన ఇసుక లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచితంగా అందించాలని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట అక్రమ ఇసుక రవాణా జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇంటి నిర్మాణం పరికరాల ధరల నియంత్రణ కు కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని అన్నారు. సగం దశలో మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

నీటి పారుదల శాఖ పరిధిలో పెండింగ్ ఆపరేషన్ అండ్ మేయింటెనెన్స్ పనులు ప్రాధాన్యత క్రమంలో చేపట్టి పూర్తి చేయాలని మంత్రి సూచించారు. పేదల సంతోషం కోసం ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ తడిచిన ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఉన్న సందేహాలను మంజూరు పత్రాల పంపిణీ సమయంలో నివృత్తి చేయాలని అన్నారు.

ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్ లో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేశామని, లక్షా 21 వేల మెట్రిక్ సన్న రకం ధాన్యం, 95 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి బోనస్ తో సహా చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. వరంగల్, హన్మకొండ ప్రాంతాల్లో కూడా రైస్ మిల్లులకు అలాట్మెంట్ చేశామని అన్నారు.

సన్న రకం ధాన్యంకు బోనస్ ప్రకటించడంతో ఖమ్మం జిల్లాలో సాగు పెరిగిందని, రాబోయే వానాకాలం పంట దాదాపు 6 లక్షల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

ఎక్కడా కల్తీ విత్తనాల విక్రయం జరగకుండా జాగ్రత్త వహిస్తున్నామని అన్నారు. గ్రామంలో ఎక్కడైనా కల్తీ విత్తనాలు విక్రయాలు జరిగితే వెంటనే సమాచారం తెలిసేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఎరువుల లభ్యతపై రెగ్యులర్ గా సమీక్ష చేసుకుంటూ ఎక్కడా కొరత రాకుండా చూస్తామని అన్నారు.

నేలకొండపల్లి, బోనకల్ మండలాల్లో భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు క్రింద రెవెన్యూ సదస్సులు నిర్వహించామని అన్నారు. భూ సమస్యలపై నేలకొండపల్లి మండలంలో ప్రజల నుంచి 3224 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 1791 సాధా బైనామా దరఖాస్తులు ఉన్నాయని, ఫీల్డ్ సర్వే చేసి డాక్యుమెంట్ ఉన్న అర్హులకు సమస్య పరిష్కరించి పట్టాలను పంపిణీ చేస్తామని అన్నారు.

మిగిలిన 1433 పైగా దరఖాస్తులో ఎక్కువ శాతం సర్వే నెంబర్ విస్తీర్ణం, సర్వే నెంబర్ పాస్ బుక్ లో ఎక్కలేదని దరఖాస్తులు వచ్చాయని, క్షేత్ర స్థాయి ఎంజాయ్ మెంట్ సర్వే చేసి 299 దరఖాస్తులు ఆమోదించామని, ప్రతి తిరస్కరించిన దరఖాస్తుకు కారణం స్పష్టంగా తెలియ జేస్తున్నామని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు మంజూరు చేసిన 800 పైగా ఇండ్లలో 30 ఇండ్లు చివరి దశకు చేరుకున్నాయని అన్నారు. 200 పైగా లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణం చేపట్టామని అన్నారు.

రాబోయే వానాకాలం లోతట్టు ప్రాంతాలలో నీటి నిల్వ ఉండకుండా పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టామని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు.

కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నకిలీ విత్తనాలపై పటిష్టమైన విజిలెన్స్ ఏర్పాటు చేశామని అన్నారు. కోర్టు స్టే తొలగిన వెంటనే సుజాత నగర్ పైలెట్ మండలంలో సాధా బైనామా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను అర్హులకు పంపిణీ చేయాలని అన్నారు. ఇంటి నిర్మాణ సామాగ్రి తక్కువ ధరకు పేదలకు అందించాలని అన్నారు. జిల్లాలో కొన్ని చోట్ల రైస్ మిల్లుల వద్ద తరుగు పేరుతో ధాన్యం కోత విధిస్తున్నారని , దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తగూడెం ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉందని అన్నారు.

వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు సజావుగా జరిగిందని, యాసంగి సీజన్ లో కొంత ఇబ్బంది జరిగిందని, వచ్చే సీజన్ లో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ గత ప్రభుత్వం లో గృహలక్ష్మి క్రింద బేస్మెంట్ స్థాయి వరకు నిర్మించి డబ్బులు రాకుండా నిలుపుదల అయిన వాటికి ఇల్లు పూర్తి చేసే విధంగా డబ్బులు మంజూరు చేయాలని, సత్తుపల్లి నియోజకవర్గ ప్రాంతంలో వైద్యుల కొరత ఉన్నదని, 100 పడకల ఆసుపత్రికి అనుగుణంగా వైద్యులను కేటాయించాలని కోరారు.

ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ లు పి. శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్, డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఉమ్మడి జిల్లాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుకోటి సూర్యనారాయణ, జనరల్ మేనేజర్ సివిల్ కి సన్మానం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 29,** కొత్తగూడెం జిఎం ఆఫీస్ కార్యాలయం నందు ఈ నెల అనగా మే, 31న పదవి విరమణ పొందుతున్న జిఎం (సివిల్) తిరుకోటి సూర్యనారాయణని పదవి విరమణ పొందుతున్న సందర్భంగా, ఘనంగా పుష్పగుచ్ఛంతో మరియు శాలువా లతో కొత్తగూడెం ఏరియా అధికారులు మరియు జిఎం కార్యాలయం లోని అధికారులందరూ ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ తిరుకోటి సూర్యనారాయణ, జనరల్ మేనేజర్ సివిల్ కంపెనీకి చేసిన సేవను గురించి కొనియాడడం జరిగింది. వారు సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేశారని వారు చేసిన సేవలు మరువలేనివని అంకితభావంతో పనిచేసి, అందరిమన్నలను పొందారని, వారి శేష జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు, ఎస్.ఓ.టు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజెనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఎజిఎం (ఫైనాన్స్) కే హన సుమలత, డిజిఎం(ఐఈ) ఎన్. యోహాన్, ఏజెంట్ పద్మావతి ఖని బి రవీందర్, ఏరియా రక్షణాధికారి ఎం. వెంకటేశ్వర రావు, ఏరియా స్టోర్ ఇంచార్జ్ లక్ష్మణమూర్తి, ఇంచార్జ్ పర్చేస్ డిపార్ట్మెంట్ బి.మాధవ్, ఇంచార్జ్ క్వాలిటీ మదన్మోహన్, ఎస్.ఓ.ఎం ఎన్విరాన్మెంట్ తోట సత్యనారాయణ, మెడికల్ ఆఫీసర్ ఎం. పరశురాములు ఐటీ మేనేజర్ శేషశ్రీ, ఇంచార్జ్ ఆర్.సి.హెచ్. పి ఎస్.కే. కరిముల్లా, సీనియర్ పిఓ జి. సంఘమిత్ర, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి. తౌర్య, అధికారులు వివి మధుకర్, బి. శంకర్ ఇతర అధికారులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ అమృతం పథకాన్ని రాష్ట్ర మంత్రి సీతక్కతో కలిసి ప్రారంభించిన ఎంపీ బలరాం నాయక్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 29:** కొత్తగూడెం క్లబ్ నందు ఆడపిల్లలకు శక్తినిద్దాం.. ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఇందిరమ్మ అమృతం పథకాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి ధన సరి సీతక్కతో కలిసి ప్రారంభించిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్. అనంతరం ఐసిడిఎస్ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించి వేస్ట్ నుండి బెస్ట్ రూపొందించిన కళాకృతులను చూసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్, మహిళ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ మరియు ఐటిడిఏ పిఓ రాహుల్ తదితరులు పాల్గొన్నారు...

# కొత్తగూడెం ఏరియా లో పర్యటించిన సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 29,**
సింగరేణి సంస్థ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో ఎస్టి కమిటీ చీఫ్ లైసన్ ఆఫీసర్ వి. కృష్ణయ్య గురువారంన రోస్టర్ పాయింట్ వెరిఫికేషన్ కొరకు కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయము నకు విచ్చేశారు.

సెంట్రల్ ఎస్టి కమిటీ చీఫ్ లైసన్ ఆఫీసర్ వి.కృష్ణయ్య మరియు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ %ఢ% జిఎం (ఓసిపి'ఎస్) కార్పొరేట్ ఎం. తిరుమల్ రావు మరియు రోస్టర్ పాయింట్ వెరిఫికేషన్ సభ్యులు కొత్తగూడెం ఏరియా ఎస్టి ఉద్యోగులకు పదోన్నతుల కు సంబంచించిన రోస్టర్ పాయింట్ రిజిస్టర్ లను తనిఖీ చేసి రోస్టర్ రూల్ ప్రకారం పదోన్నతులు జరుగుతున్నా యో లేదో అని సంబంధిత అధికారులతో సమీక్షించి రోస్టర్ రిజిస్టర్ పట్ల సంతృప్తి ని వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు వారికి కావలసిన అన్నీ వివరాలను అందించారు.

ఈ కార్యక్రమములో ఎస్టి కమిటీ చీఫ్ లైసన్ ఆఫీసర్, జిఎం (ఇల్లందు) వి.కృష్ణయ్య, జనరల్ సెక్రటరీ బి.నాగేశ్వరరావు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ %ఢ% జిఎం (ఓసిపి'ఎస్) కార్పొరేట్ ఎం. తిరుమల్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.పంతుల, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహన్, ఏరియా ఎస్టేట్ ఆఫీసర్ బి. తౌర్య, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి. సంఘమిత్ర, ఏరియా లైజన్ అఫీసర్ బి. రామదాసు, ఏరియా ప్రెసిడెంట్ అజ్మీర శ్రీనివాస్, ఏరియా సెక్రెటరీ వి.హీరాలాల్, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ డి. కిశోర్ కుమార్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- , రైతు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్.
- ఏ గ్రేడ్ మద్దతుధరను కల్పించాలి.
- బిజెపి పార్టీ జిల్లానాయకులు,కందుల తానేష్ గౌడ్ సంఘం గ్రామం..




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 29.** మీడియాతో మాట్లాడుతూ తడిసిన వరి ధాన్యం ఐకేపి సెంటర్ల నుండి త్వరగా తరలించాలని, ఆరు కాలం కష్టపడి రైతులు వరి ధాన్యం పండించి వరి పొలాలను కోసి, గవర్నమెంట్ నిర్ధారించిన తేమ శాతం వచ్చే వరకు ఎండబోసి వరికుప్పలు పోసి నెలలు దాటిన ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వరి ధాన్యాన్ని ప్రభుత్వం తరలించడం లేదు. అధికారులు కావచ్చు స్థానిక ఎమ్మెల్యే కావచ్చు కేవలం మాటల వరకే వరి ధాన్యాన్ని త్వరగా తరలిస్తామంటున్నారే తప్పఆ మాటలు చేతలల్లో చూపడం లేదు ఇటీవల కురిసిన అకాల వర్షం కారణంగా కష్టపడి పండించిన రైతుల వరి ధాన్యం తడవడం అకాల వర్షంరైతులను నిండా ముంచిందని, తీరని నష్టాన్ని మిగిల్చిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తేమ శాతాన్ని తగ్గించేందుకు రోడ్లపై ఆరబెట్టిన వరి ధాన్యం ఇటీవల కురిసిన అకాల వానలకు తడిసిపోవడంతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఐకేపి కేంద్రాలలో తడిసినా ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని వాపోతున్నారు.ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి తడిసిన ధాన్యాన్ని బేశరతుగా కొనుగోలు చేసి, రైతులకు న్యాయం చేయాలని మీడియాతో మాట్లాడినారు.

## ఘనంగా ముత్యాలమ్మ తల్లికి బోనాలు.



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, ( వెంకటేష్)మే 29,
టేకులపల్లి మండలం బొమ్మనపల్లి గ్రామంలో గురువారం ముత్యాలమ్మ తల్లికి బోనాలు ఘనంగా సమర్పించారు. మేళతాళాలతో అంగరంగా వైభవంగా డీజే నృత్యాలతో మహిళలు అమ్మవారికి ఇష్టమైన పాయసం, గుగ్గిలు, ఇష్టమైన ఆహార పదార్థాలు బోనం తీసుకొని సమర్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు మహిళలు యువతి యువకులు వర్గాలవారిగా వెళ్ళి బోనాలు సమర్పించారు. తరువాత అమ్మ వారికి మేకలు, కోళ్లు సమర్పించారు. పంటలు బాగా పండాలని, ఊరి ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని అమ్మ వారి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఊరి ఆడ బిడ్డలు అందరూ రావడంతో ఉరికి కొత్త కళ వచ్చినది. అందరూ ఆనంద ఉత్సవాలతో బోనాలు కార్యక్రమంను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి హాథిరామ్ నాయక్, గ్రామ కమిటీ సభ్యులు బానోత్ సాములు నాయక్, బుర్ర ధర్మయ్యా గౌడ్, బొమ్మెర్ల వరప్రసాద్, నల్లమసు రాజన్న, రత్నానాయక్, రమేష్ బాబు, నాయకులు నల్లమాసు శంకర్, హేమచంద్రనాయక్, హరికిషన్, బాలాజీ, రవి కుమార్, ప్రభాకర్, రమేష్, పార్వతీ, జ్యోతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటిన ఎమ్మెల్యే జారె.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 29,అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఇవాళ కిన్నెరసాని నుంచి తమ నివాసానికి తిరిగి వస్తున్న సమయంలో జగన్నాధపురం అటవీ ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగిన దృశ్యాన్ని గమనించారు ఆ ప్రమాదంలో ములకలపల్లి మండలానికి చెందిన ఓ వ్యక్తి గాయపడి రోడ్డుపై పడిపోయి ఉండగా క్షణం ఆలస్యం చేయకుండా తాము ప్రయాణిస్తున్న వాహనాన్ని ఆపి గాయపడిన వ్యక్తిని స్వయంగా తమ వాహనంలో ఎక్కించి ములకలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.
ఆ వ్యక్తికి వెంటనే వైద్యం అందేలా చూసి వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశారు.

## నూతన తహసిల్దార్ ను కలిసిన సేవాలాల్ సేన నాయకులు.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 29,భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన రాజారావును గురువారం సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు డాక్టర్ భూక్య నరసింహ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన మండల ఉపాధ్యక్షుడు ఇస్లావత్ రాజు నాయక్, గౌరవ సలహాదారులు ఇస్లావత్ నాగు నాయక్, సక్రు నాయక్, ప్రధాన కార్యదర్శి గుగులోత్ వీరస్వామి నాయక్ మండల కార్యదర్శి తేజ వత్ సోమ్లా నాయక్, రాందాస్ నాయక్, మాలోత్ నవీన్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారులి.

## టీ స్టాల్ ను సందర్శించిన సత్తుపల్లి శాసనసభ్యురాలు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్.



తల్లాడ/ మే, 29 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:స్థానిక తల్లాడ పట్టణం నందు కల్లూరు రూట్ లో ఎమ్మార్వో ఆఫీస్ ముందుగల మహిళా స్త్రీ శక్తి డ్వాక్రా రుణాల ద్వారా మంజూరైన దేవహొత్రేయ శ్రీ టీ స్టాల్ ని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఎమ్మెల్యే రాఘమై సందర్శించారు. ఈ సందరరేగా స్థానిక నాయకులతో కలిసి సరదాగా టీ తాగారు. టీ స్టాల్ యజమానురాలతో సరదాగా కాసేపు ముచ్చటించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , దుండేటి వీరారెడ్డి, జక్కంపూడి రమేష్, తల్లాడ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దుగ్గిదేవర రవీంద్ర కోడూరు రాము, బాబు తదితరులు పాల్గొన్నారు.

# జి ప్లస్ త్రీ కి అండగా నిలిచిన మండల అధికారులు.

- చర్యలు తీసుకొని ఎంపీ ఓ పై చర్యలు తీసుకోవాలి.
- నోటీసులకి పరిమితమైతే చర్యలు తీసుకునేది ఎవరు?
- జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారులు.
- గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ నిర్మాణాలు.
- జి ప్లస్ త్రీ నిర్మాణానికి సహకరించిన ఎంపీ ఓ సెక్రెటరీలపై చర్యలు తీసుకోవాలి.
- 4 నుండి 5 సంవత్సరాలుగా ఒకే దగ్గర పోస్టింగ్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి/ అన్నపురెడ్డిపల్లి ప్రతినిధి, మే 29,అశ్వరావుపేట నియోజకవర్గం అన్నపరెడ్డిపల్లి మండలంలో జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాల జోరు మండల పంచాయతీ అధికారుల అండదండలతో నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్నాయి. గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ జి ప్లస్ త్రీ నిర్మాణాలు పూర్తికావచ్చినాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మండల అధికారులు. నోటీసులు అందజేశాము అంటూ ప్రత్యక్షంగానే అక్రమ నిర్మాణదారుల కు సహకరిస్తున్నారు. గత కొన్ని నెలలుగా నోటీసులు ఇస్తూనే ఉన్నారు. అసలు అక్రమ నిర్మాణాలు జరిగేటప్పుడు పంచాయతీ మండల అధికారులు నిర్మాణ దారులకు నోటీసులు అందజేస్తారు మరి ఎన్ని నోటీసులు అందజేస్తారు. తర్వాత తీసుకోవాల్సిన చర్యలు ఏంటి అన్నది ఇక్కడ సమస్యగా మారింది. ఎవరు అడిగినా నోటీసులు అందజేశాము అంటున్నారు తప్ప తర్వాత ఎటువంటి చర్యలు తీసుకోవాలి ఎందుకు తీసుకోలేకపోతున్నారు అంతుచిక్కని ప్రశ్న. జి ప్లస్ త్రీ నిర్మాణంలో గ్రౌండ్ ఫ్లోర్ ప్రారంభోత్సవం కూడా పూర్తి అయ్యే విధంగా సహకరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. అంత పెద్ద భవనం పూర్తి కావస్తుంది అంటే మండలాధికారుల అండదండలు లేవంటారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ అక్రమ నిర్మాణాలని ఆపాల్సిన అధికారులు వారికి అండగా నిలబడుతూ జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తయ్యే వరకు సహకరిస్తున్నారు. ఇంత పెద్ద అక్రమ నిర్మాణం జరుగుతున్న ఎంపీ ఓ కు కానీ పంచాయతీ కార్యదర్శి కానీ కనిపించ లేదంటారా లేదా ఇంకా ఏమైనా జరిగింటుందా అని చర్చించుకుంటున్న ప్రజలు. జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణానికి సహకరించుతున్న ఎంపీ ఓ పంచాయతీ కార్యదర్శిల పై చర్యలు తీసుకోవాలి అని కోరుతున్న ఆదివాసి నాయకులు ప్రజలు. అనుమాతులు లేకుండా నిర్మాణం మొదలుపెట్టిన మొదలుకొని జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తికావచ్చేవరకు అనగా కొన్ని నెలలుగా నిర్మాణం జరుగుతున్న అడ్డుకోకుండా ఏం చేస్తున్నట్టు తెలియాల్సిన ప్రశ్న. ఈ మధ్యనే అక్రమ నిర్మాణాలు భద్రాచలంలో కూలి అమాయకులు బలైన సంఘటన కళ్ళముందే కదలాడుతుంది. నేడు అన్నపరెడ్డిపల్లిలో పునరావృత్తం అయితే పరిస్థితి ఏంటి. దానికి ఎవరు బాధ్యత వహిస్తారు. మండల పంచాయతీ అధికారులు చేయవలసిన పనులు చేయకుండా జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ వారి నిర్మాణ పనులన్నీ పూర్తయ్యే విధంగా సహకరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహమే లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జి ప్లస్ త్రీ నిర్మాణ దారులకు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని ఎంపీ ఓ సెక్రెటరీ లపై ర్యలు తీసుకోవాలి నిర్మాణాలను నిలుపుదల చేయవలసిందిగా కోరుతున్న ప్రజలు.

## బడా బాబులైతే జి ప్లస్ త్రీ నిర్మించుకోవచ్చా ?

- నిర్మాణాలు నిలుపుదల చేయలేని అధికారులు.
- ఇంచార్జ్ ఎంపీ ఓ తో నెట్టుకొస్తున్న వైనం.
- పూర్తికావచ్చిన జి ప్లస్ త్రీ నిర్మాణాలపై చర్యలు తీసుకోరా?
- సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలి.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చుంచుపల్లి ప్రతినిధి, మే 29,చుంచుపల్లి మండలం విద్యానగర్ పంచాయతీలో బడా బాబుల జి ప్లస్ త్రీ నిర్మాణ లకు అండగా నిలుస్తూ వారి నిర్మాణాలకు పూర్తిగా సహకరిస్తున్న సెక్రటరీ మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న ఆదివాసి గిరిజన నాయకులు. గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ జి ప్లస్ త్రీ లిఫ్ట్ సౌకర్యాలతో నిర్మాణాలు చేపడుతున్న నోటీసులు ఇచ్చామంటూ చేతులు దులుపుకుంటున్నారే తప్ప నిర్మాణాలను నిలుపుదల చేయలేకపోతున్నారు. నోటీసులు ఇచ్చామని పదము తప్ప తదుపరి చర్యలేంటో చర్యలు ఎందుకు తీసుకోలేకపోతున్నారు అర్థం కాని పరిస్థితి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్న అధికారులు. బిల్డింగ్ బ్లాక్ స్కూల్ పక్కన భారీ ఎత్తున నిర్మాణం పూర్తి కావచ్చిన అధికారులు మాత్రం వారిపై చర్యలు తీసుకోవడం లేదు ఎందుకు? ఏది అడిగినా నోటీస్ ఇచ్చాము చర్యలు తీసుకుంటాం అంటూ జి ప్లస్ త్రీ నిర్మాణాలు పూర్తయ్యే వరకు వారికి సహకరిస్తూ ఉన్నారు . నోటీసులు ఇచ్చాము పనులు నిలుపుదల చేసాము అంటూ నోటీసులు ఇచ్చిన జిరాక్సు తీసిన ఫోటోలు పెద్ద ఫైల్ తయారు చేస్తున్నారు తప్ప కట్టడాన్ని కట్టకుండా ఆపాల్సిన బాధ్యత మాదే కదా అనే ఆలోచన సెక్రెటరీ ఎంపిఓపి రాకపోవడం దురదృష్టకరం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంటేనే గిరిజన జిల్లా అటువంటి జిల్లాలో గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ గిరిజనితరులకు సహకరిస్తూ వారి అక్రమ కట్టడాలకు సహకరిస్తున్న సెక్రెటరీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న ఆదివాసి గిరిజన నాయకులు. గిరిజన జిల్లాలో గిరిజన నాయకుల డిమాండ్ ని జిల్లా అధికారులు ఏ విధంగా స్వీకరిస్తారో ఏ విధంగా జి ప్లస్ త్రీ నిర్మాణాదారుల పై చర్యలు తీసుకుంటారు చూడాలి.

## కాచన పల్లి అమరవీరులను గుండెలనిండా స్మరించుకుందాం

- కాచన పల్లి అమరవీరులకు విప్లవ జోహార్లు
- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య
- కాచనపల్లి ఐదుగురు వీరుల అమరత్వానికి 34 ఏళ్లు

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, (వెంకటేష్),మే 29,ఇల్లందు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎల్లన్న భవనంలో కాచనపల్లి అమరవీరుల చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న అధ్యక్షతన జరిగిన సభలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే పార్టీ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య కార్యదర్శి వర్గ సభ్యులు చంద్ర అరుణ, జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు పాల్గొని మాట్లాడుతూ కాచనపల్లి అమరవీరులను గుండెల నిండా స్మరించుకుందాం , ఇల్లందు విప్లవ ప్రజా ఉద్యమ నిర్మాణంలో ఎందరో అమరవీరుల త్యాగాల పునాది రాళ్లు ఉన్నాయి. వారిలో ఇప్పుడు ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన వారు కాచనపల్లి అమరవీరులు ఎందుకంటే వారు అమరత్వం పొంది 34 సంవత్సరాలు అవుతుంది.వారిని ప్రస్తుతం నెలకొన్న రాజకీయ విభేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గుండెలనిండా హత్తుకొని మనసు సూర్తిగా స్మరించుకోవాల్సిన వారు నాటి కాచినపల్లి అమరవీరులు.
1991 మే నెల 29న
కామ్రేడ్స్ కోటన్న నంబూరి సీతారామారావు సూసేన చింత లక్ష్మి నోముల పరశురాములు ఈ ఐదుగురిని ఆనాటి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లెందు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని గుండాల మండలం కాచినపల్లి అడవుల్లో బూటకపు ఎన్కౌంటర్లో హత్యగావించబడ్డారు. ప్రజా ఉద్యమకారులను అంతమొందించి విప్లవ రాజకీయ పార్టీలను నామరూపాలు లేకుండా చేద్దామని అనుకున్న పోలీసులు కలలు
కలలుగానే మిగిలాయి.అజ్ఞాత దళ కమాండర్ గా కామ్రేడ్ కోటన్న రైతుకులి సంఘం నాయకుడిగా నంబూరు సీతారామారావు మహిళా సంఘం నాయకురాలిగా కామ్రేడ్ సుశీల ప్రజాప్రతితులుగా కామ్రేడ్ చింత లక్ష్మి నోముల పరశురాములు ఈ ఐదుగురు కామ్రేడ్స్ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాభిమానాన్ని చూరగొన్నారని అన్నారు.
అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గాని ఇప్పటి బిజెపి ప్రభుత్వం గానీ
ఆపరేషన్ కగారు పేరుతో దేశద్రోహులను వెంటాడి వేటాడినట్టు ఇయ్యాల మావోయిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు 27 మందిని అతి కిరాతకంగా కాల్చి చంపారని కుటుంబ సభ్యులకు చివరి చూపు లేకుండా చేశారని వారన్నారు. పార్టీ జిల్లా నాయకులు ఎదలపల్లి సావిత్రి, టి యూ సి ఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పట్టణ కమిటీ సభ్యులు ఎస్ డి రంజాన్, బొల్లి రవి సంపత్ పాండు తదితరులు పాల్గొని కాచన పల్లి అమరవీరులకు జోహార్లు అర్పించారు.



## 35 లీటర్ల నాటు సారా పట్టివేత..

- ద్విచక్ర వాహనం స్వాధీనం..
- ఇద్దరు వ్యక్తుల మీద కేసు నమోదు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 29,చర్ల మండలంలో వాహన తనిఖీలు నిర్వహించి ద్విచక్ర వాహనం మీద నాటుసారా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుంచి (35) లీటర్ల నాటుసారా, హీరో గ్లామర్ వాహన0 స్వాధీన పర్చుకొని వారి మీద కేసు నమోదు చేసినట్లు కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ గౌతమ్ తెలిపారు. ఈ తనిఖీల్లో డిటిఎఫ్ సిబ్బంది రామకృష్ణ గౌడ్, హబీబ్, వెంకట నారాయణ, సుమంత్, పార్థ సారథి పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల సేవలు అభినందనీయం.

కొత్త కాంట్రాక్టు ప్రారంభం సందర్భంగా మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 29,సింగరేణి సంస్థ పరిరక్షణలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల సేవలు ఎంతో అభినందనీయమని 365 రోజులు 24 గంటలు సంస్థ ఆస్తులను కాపాడటం లో,భద్రతను కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు అన్నారు. గురువారం నాడు కొత్తగూడెం కార్పోరేట్ లో కొత్త కాంట్రాక్టు ఏ 1- రాయల్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రారంభం సందర్భంగా సంస్థ ఎండి శ్రీ మహారాజ్ మరియు ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య ఉపాధ్యక్షులు, కే డబ్ల్యు కిష్టాఫర్ లు ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా విధులను నిర్వహిస్తూ సంస్థకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. సింగరేణిలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు సింగరేణి కి సంబందించిన భద్రత, రక్షణతో పాటు ప్రభుత్వానికి సంబంధించిన అనేక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవడం అభినందనీయమని అన్నారు. రాత్రి వేళలో అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నప్పటికీ వాటిని సైతం లెక్కచేయకుండా విధులను నిర్వహించటం గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో వీరి సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ నజీర్,పి. శాంతమూర్తి,ఈశ్వర్, సింగరేణి జమేదార్ హనుమంతరావు మరియు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లాడ లో తిరంగా ర్యాలీ..




**తల్లాడ మే 29/ (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్)** తల్లాడ లో వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో మరియు స్వఛరేద సంస్థ లు అయిన లయన్స్ క్లబ్బులు తల్లాడ లో గురువారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ విజయం సాధించిన నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత సైన్యానికి దేశమంతా ఏకమై అభినందనలు తెలుపుతూ త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా మన ఐక్యత చాటడానికి జాతీయవాదుల ఆధ్వర్యంలో మన సైతం దేశం కోసం అంటూ నినాదాలు చేస్తూ తిరంగా ర్యాలీ నిర్వహించారు. తల్లాడ పట్టణంలోని గొల్లగూడెం నుండి నారాయణపురం గ్రామంలోని పెద్ద రామాలయం వరకు ఘనంగా తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ తిరంగా ర్యాలీలో భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులు సిపిఐ పార్టీ మేధావులు విద్యార్థులు మహిళలు తదితరులు ఈ ర్యాలీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తిరంగా ర్యాలీ
తల్లాడ మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ర్యాలీలో వైద్యులు టీచర్స్ మేధావులు విద్యార్థులు అన్ని వర్గాలకు చెందిన జాతి వాదులందరూ జాతీయ జండాలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ.వి రమేష్,
ఖమ్మం జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు కోటేశ్వరరావు, పలు సంఘాల, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యమ నేతకు నివాళులు అర్పించిన సండ్ర వెంకటవీరయ్య



**తల్లాడ మే 29 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తెలంగాణ రాష్ట్ర తొలి తరం ఉద్యమ నేత తల్లాడ మండలం పినపాక గ్రామానికి చెందిన మోదుగు ఆశ్వీరాధం ఈ రోజు మధ్యాహ్నం స్వర్గస్తులైనారు.
చరవాణి ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య పినపాక గ్రామంలో ఆశ్వీరాథం భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, తల్లాడ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరా మోహన్ రెడ్డి, కార్యదర్శి దగ్గి దేవర వెంకట్ లాల్, తల్లాడ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జి వి ఆర్, జోనల్ ఛైర్మెన్ బద్దం కోటిరెడ్డి, పినపాక బి ఆర్ ఎస్ నాయకులు వజ్రాల రామిరెడ్డి, కంపాటి జమలయ్య, తెల్లూరు రఘు, కోడూరి వీరక ృష?, కొమ్మినేని శ్రీనివాసరావు, నన్నూ తిరుమలరావు, జొన్నలగడ్డ కిరణ్, నిర్వేలి నరసింహ రావు, యూత్ అధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, శశి కుమార్, సంగసాని శ్రీను, పమ్మి క ృషా?రావు, వెంకటేష్, గ్రామంలోని ముఖ్య నాయకులు యువత పాల్గొన్నారు.

# ఉద్యమకారుడికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి వీరారెడ్డి,



**తల్లాడ మే/ 29/ సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ మండల పాత పినపాక గ్రామస్తులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు మోదుగు ఆశీర్వాదం గురువారం పినపాక గ్రామంలో వారి నివాసం వద్ద తీవ్ర అస్వస్థతకు గురై మరణించారు. ఈ విషయం తెలుసుకున్న వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు . వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారుబి ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుండేటి వీరా రెడ్డి , కేతేపల్లి భాస్కర్ ,యుగంధర్ వార్త విలేకరి బహుదూర్ , బహుజన సేవ సంగం అధ్యక్షులు నారపోగు ప్రసాద్, వెంకట్ ,తేలపోట్ల నారాయణ నివాళు లర్పించిన వారిలో ఉన్నారు

# ఖమ్మం మహిళా మార్ట్ ను లాభాల బాటలో నడిపేలా మహిళా సంఘాలు నిరంతరం కృషి చేయాలి....






- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మహిళలు ప్రతి రూపాయిని ఆదాయం పెంచే కార్యక్రమాలకు ఉపమోగించుకొని వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలి
- సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ సందర్శించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లు

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -29 :** ఖమ్మం మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా మార్ట్ నిర్వహణకు మహిళా సంఘాలు బాధ్యత వహించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. ఖమ్మం, వైరా రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్, ఖమ్మం జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్‌లతో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సందర్శించారు. మహిళామార్ట్ ఏర్పాటుకు దోహదపడిన పలు అంశాలు, మార్ట్ యొక్క ఉద్దేశ్యం, విక్రయించే ఉత్పత్తులు, ఖమ్మం బ్రాండింగ్ విలువ పెంచేందుకు తీసుకున్న చర్యలు వంటి పలు అంశాలను వారికి జిల్లా కలెక్టర్ వివరించారు. మార్ట్‌లో ఏర్పాటు చేసిన వస్తువులు, ఉత్పత్తులను పరిశీలించి తృణ ధాన్యాలు, పప్పులను మహిళలు ప్యాకింగ్ చేసే విధానాన్ని ఆసక్తిగా వారు తిలకించారు. ధూప్‌స్టిక్,
అగర్ బత్తులు వేటితో తయారు చేశారని మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, సీపీ, ఎస్పీ, డీఎఫ్ఓలు పలు ఉత్పత్తులను మార్ట్‌లో కొనుగోలు చేశారు. ఖమ్మం మహిళా మార్ట్ బాగుందని
కితాబు ఇస్తూ, వ్యాపారం అనుకూలతకు మహిళా నిర్వాకురాలకు పలు సూచనలు ఇచ్చారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళలు అనేక రకాల
ఉత్పత్తులను తయారు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించే వేదికగా మహిళామార్ట్‌ను ఏర్పాటు చేశామన్నారు. సమీకృత మార్కెట్‌లో కూడా ఓ స్టాల్‌ను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. వీటితోపాటు ఆన్‌లైన్‌లో కూడా మహిళా ఉత్పత్తులను
విక్రయించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు చెప్పారు.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్ మాట్లాడుతూ మహిళా ఉత్పత్తుల విక్రయానికి మంచి కేంద్రాన్ని మార్ట్ రూపంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ మార్ట్‌లో మహిళల ఉత్పత్తులను పెద్ద మొత్తంలో ఏర్పాటు చేయాలని డీఆర్‌డీఏ అధికారులకు సూచించారు. అటవీ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మార్ట్‌లో అవకాశం కల్పించాలని, వాటి ద్వారా మహిళలకు మరింత లాభం వచ్చేందుకు వీలుంటుందని తెలిపారు.
అనంతరం మహిళా మార్ట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టీ స్టాల్ ను సైతం ఉన్నతాధికారులు పరిశీలించి, టీ స్టాల్ లో టీ ని సేవించారు.
ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోటా వైరస్ పై ఒకరోజు వర్క్ షాప్

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



**సికె న్యూస్ ప్రతినిధి** ఖమ్మం అర్బన్ లోని భక్త రామదాసు కళాక్షేత్రంలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయింత్రం 5 గంటల వరకు మెడికల్ ఆఫీసర్లు, రిపోర్టులు చేసే సూపర్వైజర్లు, ఏ.ఎన్.ఎం.లకు ' రోటా వైరస్ మరియు ఇతర వ్యాక్సిన్ లపై రీ-ఓరియేంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.
జిల్లాలో ఇప్పటికే మనం 97 శాతం వ్యాక్సిన్ ను ఎస్టిమేటెడ్ చిల్డ్రన్ కు వ్యాక్సిన్ వేస్తున్నామని, 100 శాతం వ్యాక్సిన్ ను వేయడానికి సిద్ధంగా ఉండాలని, మనం వేస్తున్న వ్యాక్సిన్ గురించి ఏ.ఎన్.ఎం మరియు సూపర్వైజర్లు పిల్లల తలితండ్రులకు వివరంగా చెప్పి, వాటి మూలంగా 8 రకాలైన ప్రాణాంతకమైన వ్యాధుల నుండి పిల్లలను రక్షిస్తున్నామని, వ్యాక్సిన్ వేసిన రోజు కొందరు పిల్లలకు
ఆబ్సెస్ అవుతుందని, కొద్దిగా జ్వరం కూడా వస్తుందని, అంతమాత్రాన భయపడవద్దని, తగు జాగ్రత్తలు చెప్పాలని, చల్లని నీటిలో ముంచిన గుడ్డను ఆబ్సెస్ ఐన వద్ద అద్దాలని, పారాసెటమాల్ సిరప్ దగ్గర ఉంచుకోవాలని, వ్యాక్సిన్ ల పట్ల ఇంకా కొందరిలో అపోహలు ఉన్నాయని, వాటిని దూరం చేయాలనీ, డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది ఇమ్యూనైజేషన్ షెడ్యూల్ పట్టికను జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలని, ప్రజలు, చిన్న పిల్లల తలితండ్రులు ఎవ్వరూ అడిగినా తడుముకోకుండా మనం చిన్న పిల్లలకు వేస్తున్న వ్యాక్సిన్ డోస్, వేస్తున్న చోటు తెలపాలని, వివరాలు మాతా శిశు సంరక్షణ కార్డ్ లో నమోదు చేయాలనీ, వ్యాక్సిన్ డ్యూ డేట్ కూడా తప్పక రాయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు.
కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. చందునాయక్, డబ్ల్యూ.హెచ్.ఓ. రాష్ట్ర శిక్షకులు డా. మురహరి రోటా వైరస్ వ్యాక్సిన్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిజేశారు. ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు, డెమో సుబ్రహ్మణ్యం, డి.పి.హెచ్.ఎన్.ఓ. శేషు రత్నం, డి.వి.ఎల్.ఎం. రమణ, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, ఏ.ఎన్.ఎం.లు పాల్గొన్నారు.

# గౌడ కమ్యూనిటీ హాల్ మనందరిది




- అన్ని వసతులతో నిర్మించుకుందం
- త్వరలో శంకుస్థాపన కార్యక్రమం చేసుకుందాం
- ప్రతీ గ్రామం నుంచి సహకారం అందించాలి
- సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం , మే 29 :**
ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న గౌడ కమ్యూనిటీ హాల్ త్వరలో నిర్మాణం కాబోతుంది, ఇది ఒక గౌడ సంఘం, గోప సంగానికిని సంబంధించినది కాదు ఇది మన గౌడ కులస్తులు అందరిదీ అని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ అన్నారు. దీని నిర్మాణానికి ప్రభుత్వం సాయంతో పాటు జిల్లాలోని గౌడ పెద్దలు, ప్రతీ గ్రామం నుంచి సహకారం అందించాలి అని అన్నారు. అలాగే ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణ కమిటీ లో ప్రతీ నియోజకవర్గం నుంచి అందరూ చూసించిన ఒక్కరూ లేదా ఇద్దర్ని సభ్యులుగా తీసుకుంటామని, అన్నారు. శంకుస్థాపన కార్యక్రమం నికి మన గౌడ కులస్తులు భారీ సంఖ్యలో హాజరు కావాలని కోరారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మన్ గౌడ్ మాట్లాడుతూ.. హైదరాబాద్ తరహాలో కమ్యూనిటీ హాల్, ఆ తరవాత హాస్టల్ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని, అందుకు మా సలహాలు, సూచనలు ఇస్తామన్నారు. ఖమ్మం జిల్లాలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా కత్తి నెహ్రూ గౌడ్ స్థల విషయం లో, అధ్యక్షుడు ఎంతో కృషి చేశారని అన్నారు. రాష్ట్రం లోని గౌడ పెద్దలు అందర్నీ కమ్యూనిటీ హాల్ లో మెంబర్ షిప్ ఆ నిధులతో హాస్టల్ నిర్మాణం కూడా పూర్తి చేసుకోవాలని అన్నారు. బిచ్చాల తిరుమలరావు మాట్లాడుతూ.. అందరికీ అనుగుణంగా మంచి డెవలప్మెంట్ ఏరియాలో నిర్మించడం జరుగుతుందని, దానికి మా వంతుగా సహకారం ఉంటుందని అన్నారు. చింతలపాటి వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ.. గౌడ కులస్తులు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. యువత ప్రతీ కార్యక్రమం లో పాల్గొని అందరికీ స్ఫూర్తి గా నిలవాలని అన్నారు. తెలంగాణ గౌడ సంఘం జిల్లా సలహా దారులు వై. సైదులు గౌడ్ మాట్లాడుతూ.. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం తరపున రూ. 2 కోట్లు కేటాయించిన పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో బీసీ లు గా మన కులస్తుల రాజకీయాల్లో రాణించాలని అన్నారు. గౌడ కులస్తుల మంచి, వారి అభివృద్ధి కోరే మన బాలసాని లక్ష్మీనారాయణ ఎంతో కృషి చేశారని అన్నారు. సమాజం కోసం, గౌడ జాతి కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూ గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల కల సాకారం కాబోతుంది అని, అందుకు రాష్ట్ర అధ్యక్షులు, బాలసాని లక్ష్మీనారాయణ ఎంతో కృషి చేశారని అన్నారు. గౌడ, గోప సంగాలు జోడెడ్ల లా కలసి పనిచేస్తూ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్క మం లింగయ్య గౌడ్, అమరగని వెంకన్న, బోడపట్ల వెంకన్న, వత్సవాయి రవి, మొక్క శేఖర్, బోలగని శ్రీనివాస్, గుడిద శ్రీనివాస్, డాక్టర్ రాజశేఖర్, అంబాలా వెంకటేశ్వర్లు, గండు యాదగిరి, మొక్క నరసింహారావు, బొమ్మగానీ నరసింహారావు, పూడుగు రమేష్, కరుణాకర్, రాహుల్ తదితరుల పాల్గొన్నారు.

# సిటీ కేబుల్ రాకేష్ కు పితృయోగం

రాకేష్ ని పరామర్శించిన బీఆర్ఎస్ యువనాయకులు మురళీకృష్ణ యాదవ్



**సి కే న్యూస్ షాద్ నగర్:మే 28:** అనారోగ్యంతో మరణించిన షాద్ నగర్ సిటీ కేబుల్ రాకేష్ తండ్రి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ యువ నాయకులు వై. మురళీకృష్ణ యాదవ్ అనంతరం రాకేష్ ని ఓదార్చి, ఈ క్లిష్ట సమయాల్లో మనో ధైర్యంతో ఉండాలని కోరారు.

## 30 రోజుల లోపు రావలసిన బకాయి వివరాలు అందించాలి ....

కో ఆపరేటివ్ సొసైటీ లిక్విడేటర్ అఖిలా బేగం

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -29:** కో-ఆపరేటివ్ సొసైటీల నుండి రావలసిన నగదు బకాయి వివరాలు 30 రోజుల లోపు అందించాలని కోపరేటివ్ సొసైటీ జూనియర్ ఇన్స్పెక్టర్/ లిక్విడేటర్ ఎస్.డి. అఖిలా బేగం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.
రఘునాధపాలెం మండలంలోని పంగిడి ఎస్టీ మహిళ లేబర్ కాంట్రాక్ట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ను అలాగే ఖమ్మంకు చెందిన శ్రీ కనకదుర్గ స్టోన్ క్వారీ లేబర్ కాంట్రాక్ట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, డిస్ట్రిక్ట్ పారామెడికల్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ లను లిక్విడేషన్ చేయడానికి తనను లిక్విడేటర్ గా జిల్లా సహకార అధికారి తెలంగాణ సహకార సంఘంలో చట్టం 1964 ప్రకారం నియమించారని తెలిపారు.
ఈ మూడు కో ఆపరేటివ్ సొసైటీలకి సంబంధించి ఎవరికైనా నగదు రావాల్సినది ఉంటే తగిన ఆధారాలతో లిక్విడేటర్ కు 30 రోజులలోగా జిల్లా సహకార అధికారి కార్యాలయం, ఖమ్మం పాత డిఆర్డిఏ ఆఫీస్ పక్కన కలిసి సమర్పించాలని లేనియెడల చెల్లింపులు ఏమీ లేవని భావించ బడుతుందని, గడువు లోపు ఆధారాలతో దరఖాస్తు చేసుకుంటే చెల్లింపులకు పరిశీలిస్తామని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9676900083 నందు సంప్రదించాలని అఖిలా బేగం ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# జెండా.. అజెండా రెడీ

ప్రాంతీయ పార్టీల్లో కుటుంబ సభ్యులే చివరకు పొలిటికల్ విలన్లుగా మారతారు. ఎందుకో తెలియదు కానీ దేశంలో అనేక ప్రాంతీయ పార్టీల్లో కుమారులు, కుమార్తెలు పార్టీని చీల్చిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. మన తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ నుంచి తీసుకుంటే నిన్న వైసీపీ, నేడు బీఆర్ఎస్ లు కూడా అదే బాటలో పయనిస్తున్నాయి. వైసీపీలో వైఎస్ షర్మిల తన సొంత సోదరుడు జగన్ కు వ్యతిరేకంగా పార్టీ పెట్టడం, తర్వాత దానిని వదిలేసి జాతీయ పార్టీ కాంగ్రెస్ లో చేరి జగన్ ఓటమికి మొన్నటి ఎన్నికల్లో కారణమయ్యారు. ఇప్పుడు కవిత కూడా పార్టీలో ఐడెంటెటీ కోసం గట్టి పోరాటం చేయాలనే నిర్ణయించుకున్నట్లు తెలిసింది. అందుకే కల్వకుంట్ల కవిత వేరే పార్టీ పెట్టుకునేందుకు కూడా సిద్ధమయ్యారని తెలిసింది.

### కొత్త పార్టీ ఏర్పాటుకు...

ఇప్పటికే ఎన్టీపీసీ బొగ్గు గనులకు సంబంధించి తెలంగాణ జాగృతితో వేరే విభాగాన్ని ఏర్పాటు చేయడం ద్వారా బీఆర్ఎస్ కు కవిత గట్టి షాక్ ఇచ్చినట్లయింది. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, లేనప్పుడు తనకు కాని, తన అనుచరులకు గాని పదవులు ఇవ్వకపోవడాన్ని ఆమె తప్పుపడుతున్నారు. పార్టీ విజయం కోసం తాను ఎంత కష్టపడినా దానికి సరైన గుర్తింపు కనీసం తన తండ్రి గుర్తించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. భవిష్యత్ లోనూ పార్టీలో కేటీఆర్ చెప్పినట్లే అంతా జరుగుతుందని, తనను కేవలం పావుగా వాడుకునేందుకు చూస్తున్నారని కవిత బలంగా నమ్ముతున్నారు. అందుకే ఆమె ప్రత్యేకంగా పార్టీ పెట్టుకోవాలని నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతుంది.

### కేసీఆర్ ఫోన్ చేసినప్పటికీ...


కేసీఆర్ ఫోన్ చేసినప్పటికీ కవిత సరిగా రెస్పాన్స్ చేయకపోవడంతో దీనికి మరింత బలం చేకూరుతుంది. జూన్ రెండో తేదీన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకల సందర్భంగా కొత్త పార్టీని ప్రకటించి నేరుగా ప్రజల్లోకి వెళ్లాలన్నది కవిత ప్లాన్ గా ఉంది. అవసరమైతే తెలంగాణ వ్యాప్తంగా కేటీఆర్ కంటే ముందుగా పాదయాత్ర చేయాలని కూడా కవిత రెడీ అవుతున్నట్లు తెలిసింది. సామాజిక తెలంగాణ నినాదంతో జనంలోకి వెళ్లి వేరు కుంపటి పెట్టుకోవాలని కవిత డిసైడ్ అయ్యారంటున్నారు. కొత్త పార్టీకి సంబంధించిన జెండా.. అజెండా లు కూడా సిద్ధమవుతున్నట్లు పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. కవిత వేరు కుంపటి పెడితే అది బీఆర్ఎస్ కు నష్టం చేకూరుతుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి.

### రాజీ ప్రయత్నాలు విఫలం...

కొత్త పార్టీ దిశగా కల్వకుంట్ల కవిత అడుగులు వేస్తున్నారు. జూన్ 2న కొత్త పార్టీ ప్రకటన ఖాయమని తెలంగాణ జాగృతి నేతలు బహిరంగంగానే చెబుతన్నారు.కేసీఆర్ తనకు దగ్గర వారితో కవిత వద్దకు రాజీ కోసం చేసిన ప్రయత్నాలు, చర్చలు విఫలం అయినట్లు తెలిసింది. ఇప్పటికే పలు కమిటీలను ఏర్పాటు చేసుకున్న కవిత వరుసగా జాగృతి నేతలతో కవిత సమావేశాలు నిర్వహిస్తున్నారు. బహుజన సామాజిక తెలంగాణ పేరిట కొత్త పార్టీ పెట్టడానికి సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తుండటంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అప్రమత్తమయ్యారు. అయితే తనకు బీఆర్ఎస్ లో ఏ రకమైన పదవి ఇస్తారని? తన వారికి ఎలాంటి పదవులు ఇస్తారంటూ కవిత ప్రశ్నించినట్లు తెలిసింది.

# పిల్లల్లో కిడ్నీ రాళ్లు.. కారణాలేంటి? ఎందుకొస్తాయి? వస్తే ఏం చేయాలి?

పెద్దల్లోనే ఎక్కువనుకునే కిడ్నీ రాళ్ల సమస్య ఇటీవల పిల్లల్లోనూ పెరిగిపోతోంది. పుట్టుకతో వచ్చే లోపాలు, జన్యుపరమైన అంశాలకు తోడు మారిపోతున్న జీవనశైలి, ఆహార అలవాట్లు,, అపరిశుభ్రత, విటమిన్ల లోపం వంటివెన్నో దీనికి ఆజ్యం పోస్తున్నాయి. పెద్దవారికైనా, పిల్లలకైనా కిడ్నీ రాళ్ల బాధ ఒకటే గానీ చిన్నారుల్లో దీన్ని గుర్తించటం కాస్త కష్టం. నొప్పి ఎక్కడ్నుంచి వస్తోందో, ఎటు నుంచి ఎటు వెళ్తోందో పిల్లలు సరిగా చెప్పలేరు. ఈ నేపథ్యంలో పిల్లల్లో కిడ్నీ రాళ్లు , వాటితో కలిగే నష్టాలు, నివారణ మార్గాల గురించి తెలుసుకొని ఉండటం ఎంతైనా అవసరం.



### ఎక్కడివీ రాళ్లు?

కిడ్నీలో రాళ్లు ఎక్కడో బయటి నుంచి వచ్చి చేరేవి కావు. లోపల తయారయ్యేవే. నీటిలో బాగా ఉప్పు వేసి మరిగించారనుకోండి. కొంతసేపటికి నీరంతా ఇగిరిపోయి.. గిన్నెలో ఉప్పు రాళ్లు ఏర్పడతాయి కదా. కిడ్నీ రాళ్లూ ఇలాగే తయారవుతాయని అనుకోవచ్చు. వీటికి మూలం- మూత్రంలో క్యాల్షియం, ఆక్సలేట్, యూరిక్ ఆమ్లం వంటి లవణాలు, ఖనిజాలు, రసాయనాల స్థాయులు పెరగటం. దీంతో మూత్రం చిక్కబడుతుంది. క్రమంగా దానిలోని లవణాలు, రసాయనాలన్నీ చిన్న చిన్న స్ఫటికాలుగా గూడుకట్టుకోవటం ఆరంభిస్తాయి. ఇవి మొదట్లో కిడ్నీలో మూత్రం నిల్వ ఉండే వ్యవస్థలో పోగుపడి.. లోపలి పైపొర మీద అంటుకుంటాయి. దాని మీద మరొక స్ఫటికం.. దానిపై మరోటి.. ఇలా చేరుకుంటూ వచ్చి, చివరికి రాళ్ల మాదిరిగా గట్టిపడిపోతాయి.

### లక్షణాలు

నొప్పి, మంట: మూత్రనాళం ఒంపుల్లో రాళ్లు చిక్కుపడితే తీవ్రమైన నొప్పి తలెత్తుతుంది. నొప్పి నడుం దగ్గర పక్కలవైపు మొదలై.. గజ్జల వరకూ పాకుతుంది. మూత్రం పోస్తున్నప్పుడు మంట పుట్టొచ్చు. చిక్కేంటంటే- నొప్పి పుడుతున్నా పిల్లలు ఎక్కడ్నుంచి వస్తుందో సరిగ్గా చెప్పలేకపోవటం. నొప్పి ఎక్కడ్నుంచి వస్తుందని అడిగితే కడుపు చూపిస్తారు. దీంతో ఒక్కోసారి అపెండిక్స్ వాపుగానూ పొరపడొచ్చు.

మూత్రం సరిగా రాకపోవటం: ముఖ్యంగా మూత్రనాళంలో గానీ మూత్రమార్గంలో గానీ రాయి చిక్కుపడితే మూత్రం పోయటానికి ఇబ్బంది పడతారు. కొన్నిసార్లు మూత్రంలో రక్తం కనపడొచ్చు.

వాంతి, వికారం: సమస్య తీవ్రంగా ఉంటే వాంతి, వికారం వేధిస్తుంటాయి.

తరచూ మూత్రం: పిల్లలు తరచుగా మూత్రం పోస్తుంటారు. కొంతమంది మగపిల్లలు అదేపనిగా అంగాన్ని పట్టుకొని లాగుతుంటారు.

**జ్వరం:** మూత్రం నిల్వ ఉండటం వల్ల ఇన్‌ఫెక్షన్ తీవ్రమైతే జ్వరం, చలి, బలహీనత ముంచుకురావొచ్చు. మూత్రం చెడువాసన కొట్టొచ్చు.

### దుష్పరిణామాలతో జాగ్రత్త!

కిడ్నీ రాళ్లు ఇతరత్రా దుష్ప్రభావాలకూ దారితీస్తాయి.

మూత్రనాళంలో అడ్డంకి మూలంగా మూత్రం వెనక్కి వెళ్లిపోయి కిడ్నీ వాపు (హైడ్రోనెఫ్రోసిస్) తలెత్తొచ్చు. చివరికిది కిడ్నీ దెబ్బతినటానికీ దారితీయొచ్చు.

మూత్రాశయంలో మూత్రం ఎక్కువసేపు నిల్వ ఉంటే దీర్ఘకాల ఇన్‌ఫెక్షన్ (సిస్టైసిస్) రావొచ్చు.

మూత్రనాళం సంకోచించటం వల్ల ఇతర అవయవాలకు దారులు (ఫిస్ట్యులా) ఏర్పడొచ్చు.

మూత్రాశయం ఉబ్బిపోయి తరచూ మూత్రం రావొచ్చు.

### ప్రధానంగా నాలుగు రకాలు

కిడ్నీ రాళ్లలో ప్రధానంగా నాలుగు రకాలు కనబడుతుంటాయి.

క్యాల్షియం రాళ్లు: మూత్రంలో క్యాల్షియం, ఆక్సలేట్, యూరియా మోతాదులు అధికంగా.. సిట్రేట్ చాలా తక్కువగా ఉండడం వల్ల ఇవి ఏర్పడతాయి.

స్ట్రువైట్ రాళ్లు: వీటికి మూలం దీర్ఘకాల మూత్ర ఇన్‌ఫెక్షన్లు. ఇన్‌ఫెక్షన్ కారక బ్యాక్టీరియా మూత్రంలో రసాయనాల స్థాయులను అస్తవ్యస్తం చేయటం వల్ల ఇవి పుట్టుకొస్తాయి.

యూరిక్ ఆమ్లం రాళ్లు: మూత్రంలో ఆమ్ల గుణం పెరిగినప్పుడు యూరిక్ ఆమ్లం ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఇది స్ఫటికాలుగా మారి రాళ్లు ఏర్పడతాయి.

**సిస్టిన్ రాళ్లు:** జన్యుపరంగా కొందరికి రక్తంలోని సిస్టిన్ రసాయనం సరిగా బయటకు వెళ్లిపోదు. ఫలితంగా దీని మోతాదులు పెరిగి రాళ్లుగా మారుతుంటాయి.

### కారణాలు ఎన్నెన్నో..

పుట్టుకతో వచ్చే మూత్రకోశ లోపాల దగ్గర్నుంచి విటమిన్ల లోపం, ఆహార అలవాట్ల వరకూ ఎన్నెన్నో కారణాలు కిడ్నీరాళ్లకు దారితీయొచ్చు.

జన్యుపరంగా: కొందరికి జన్యుపరంగా మూత్రంలో సిస్టిన్ ఎక్కువగా పోవటం రాళ్లకు దారితీయొచ్చు.

మూత్రం ఆపుకోవటం: టీవీ చూస్తూనో, ఆటల్లో మునిగిపోయో కొందరు చాలాసేపు మూత్రం ఆపుకొంటూ ఉంటారు. ఇలా మూత్రం నిల్వ ఉంటే ఇన్‌ఫెక్షన్లు రావొచ్చు. లవణాలు పెద్దమొత్తంలో పేరుకుపోవచ్చు. ఇవి రెండూ రాళ్లకు దారితీసేవే.

నీటిశాతం తగ్గటం: పిల్లలు ఏదో వ్యాపకంలో మునిగిపోయి నీళ్లు తాగటం మరచిపోతుంటారు. కొందరికి చిన్నపేగుల్లో ఇన్‌ఫెక్షన్ల మూలంగానూ ద్రవాలు సరిగా గ్రహించక ఒంట్లో నీటిశాతం తగ్గొచ్చు. దీంతో మూత్రం గాఢంగా, చిక్కగా తయారై.. రాళ్లు ఏర్పడే ప్రమాదముంది.

ఉప్పు ఎక్కువగా తినటం: ప్రస్తుతం జంక్‌ఫుడ్ తినటం ఎక్కువైంది. పేద కుటుంబాల్లో పచ్చళ్ల వంటివి తినటమూ ఎక్కువే. వీటిల్లో ఉప్పు (సోడియం) పెద్దమొత్తంలో ఉంటుంది. సోడియంతో మూత్రంలో క్యాల్షియం మోతాదులు పెరిగిపోయి రాళ్లకు దారితీయొచ్చు.

యూరిక్ ఆమ్లం పెరగటం: జంతువుల ప్రోటీన్ మూలంగా యూరిక్ ఆమ్లం ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. మూత్రంలో దీని మోతాదులు పెరిగిపోయి రాళ్లు ఏర్పడొచ్చు. మూత్రంలో ఎక్కువ ఆమ్ల స్వభావం ఉన్నా ఇవి ఏర్పడొచ్చు.

మూత్రనాళం ఇరుకు: కొందరికి పుట్టుకతో మూత్రనాళంలో కొన్నిచోట్ల సన్నగా, ఇరుకుగా ఉంటుంది. కొందరికి కిడ్నీ, మూత్ర నాళం కలుసుకునే చోట అడ్డంకి ఉండొచ్చు. దీంతో మూత్రం కిందికి సరిగా వెళ్లక, ఎక్కువసేపు నిల్వ ఉండటం వల్ల ఇన్‌ఫెక్షన్లు.. ఫలితంగా రాళ్లు ఏర్పడొచ్చు.

**ఊబకాయం:** ఇది ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. దీంతో మూత్రంలో క్యాల్షియం మోతాదులూ ఎక్కువవుతాయి. ఇది రాళ్ల ముప్పు పెరిగేలా చేస్తుంది.

కొన్ని మందులు: అసిటిజోలమైడ్, యాంటాసిడ్లు, గ్లూకోకార్టికాయిడ్ల వంటి మందులూ రాళ్లకు దారితీయొచ్చు. మూర్ఛతో బాధపడేవారు ఎక్కువగా మందులు తీసుకోవటమూ కారణం కావొచ్చు.

వెన్నుపాము లోపాలు: వెన్నుపాము లోపాలతో పుట్టిన పిల్లల్లో మూత్రాశయం సరిగా పనిచేయకపోవటం మూలంగా మూత్రం ఎక్కువసేపు అక్కడే ఉండిపోయి రాళ్లు ఏర్పడొచ్చు.

నివసించే ప్రదేశం: భూగర్భంలో 'కఠిన జలం' ఉన్న ప్రాంతాల్లో నివసించేవారికి కిడ్నీ రాళ్లు వచ్చే అవకాశం ఎక్కువ.

పేదరికం: పేద పిల్లలకు కిడ్నీ రాళ్ల ముప్పు ఎక్కువ. దీనికి ప్రధాన కారణం అపరిశుభ్రత, సరైన పోషకాహారం తీసుకోకపోవటం.

విటమిన్ ఎ లోపం: విటమిన్ ఎ లోపం మూలంగా మూత్రాశయం లోపలి గోడ పొరలు పొరలుగా ఊడుతుంటుంది. వీటిల్లో ఏదైనా పొర ఎక్కడైనా స్థిరపడితే దాని చుట్టూ వ్యర్థాలు పేరుకుపోయి చివరికి రాయిగా మారుతుంది.

### నిర్ధారణజి

నొప్పి, మూత్రం మంట వంటి లక్షణాలతోనే కిడ్నీ రాళ్లను అనుమానిస్తారు. రాళ్లు ఉన్నట్టు అనిపిస్తే తగు పరీక్షలు చేసి నిర్ధారణ చేయాల్సి ఉంటుంది.

ఎక్స్‌రే: ఇది ప్రధానమైన పరీక్ష. మూత్రకోశం ఎక్స్‌రే తీస్తే రాళ్లు ఎక్కడున్నాయనేది తెలుస్తుంది. 80% వరకు రాళ్లు ఎక్స్‌రేలోనే కనపడతాయి. అవసరమైతే అల్ట్రాసౌండ్, సీటీస్కాన్ పరీక్షలూ చేయాల్సి వస్తుంది. వీటితో రాయి ఉందా లేదా? ఉంటే ఎక్కడుంది? మూత్రపిండాలు ఎలా పనిచేస్తున్నాయి? ఎక్కడైనా ఉబ్బాయా? అనేవి బయటపడతాయి.

మూత్రపరీక్ష: రసాయనాలు, లవణాల మోతాదులు.. ఇన్‌ఫెక్షన్ కారక బ్యాక్టీరియా ఇందులో తెలుస్తాయి.

మూత్ర పరిమాణం: పిల్లల విషయంలో 24 గంటల వ్యవధిలో మూత్రం ఎంత వస్తోందనేది చూడటం చాలా ముఖ్యం. థైరాయిడ్ పరీక్ష: అవసరమైతే పారాథైరాయిడ్ గ్రంథి పనితీరు పరీక్ష చేస్తారు.

### చికిత్స- రాయిని బట్టి..

చిన్న చిన్న రాళ్లు వాటంతటవే బయటకొచ్చేస్తాయి. కొన్నిసార్లు ఇవి మూత్రనాళంలో, మూత్రమార్గంలో చిక్కుకొని పోవచ్చు. కొన్ని రాళ్లు.. ముఖ్యంగా ఆక్సలేట్ రకం రాళ్లు కిడ్నీ లోపలి పొర కణజాలానికి కరచుకొని అలాగే ఉండిపోతుంటాయి. పెద్దగానూ అవుతుంటాయి. అందువల్ల రాయి పరిమాణం, అది ఎక్కడుంది? ఇతరత్రా ఇబ్బందులేంటి? అనేవి దృష్టిలో పెట్టుకొని చికిత్స చేయాల్సి ఉంటుంది.

### చిన్నరాళ్లకు..

సాధారణంగా 3-5 మి.మీ. సైజు రాళ్ల విషయంలో పెద్దగా కంగారు పడాల్సిన పనిలేదు. పిల్లలు నీళ్లు ఎక్కువగా తాగేలా చూసుకుంటే క్రమంగా బయటకు వచ్చేస్తాయి. అదే రాయి కాస్త పెద్దగా (5-8 మి.మీ.) ఉందనుకోండి. మూత్రపిండాలు సరిగా పనిచేస్తూ.. పెద్దగా వాపు, నొప్పి లేవనుకోండి. ఇలాంటి పరిస్థితుల్లో నొప్పి మాత్రలు, నార్కొటిక్స్‌తో మంచి ఉపశమనం లభిస్తుంది. వాంతి, వికారం తగ్గటానికి తగు మందులు వాడుకోవాల్సి ఉంటుంది.

### పెద్దరాళ్లకు..

రాళ్లు 8 మి.మీ. కన్నా పెద్దగా ఉండి.. మూత్రపిండాల పనితీరు దెబ్బతింటూ.. తీవ్రమైన నొప్పి (రీనల్ కోలిక్), జ్వరం వేధిస్తున్నట్టయితే వెంటనే రాళ్లను బయటకు తీయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆపరేషన్ అవసరం లేకుండానే రాళ్లను తొలగించే పద్ధతులు అందుబాటులో ఉన్నాయి.

ఎక్స్‌ట్రాకార్పొరల్ షాక్ వేవ్ లిథోట్రిప్సీ: ఇందులో బయటి నుంచి శబ్ద లేదా షాక్ తరంగాల సాయంతో రాళ్లను పగలగొడతారు. దీంతో అవి ముక్కలు ముక్కలై మూత్రం ద్వారా పడిపోతాయి. ముక్కలు లోపల చిక్కుకోకుండా మూత్రనాళంలో స్టెంట్ అమర్చుతారు. దీంతో అవి తేలికగా బయటకు వచ్చేస్తాయి. ఈ చికిత్సకు సుమారు 45 నిమిషాలు పడుతుంది.

యురెతెరోస్కోపిక్ పద్ధతి: మూత్రనాళంలో రాయి చిక్కుకున్నవారికిది ఉపయోగపడుతుంది. ఇందులో మూత్రమార్గం ద్వారా యురెతోరోస్కోపీని లోపలికి పంపించి రాయిని తీయొచ్చు లేదా పగలగొట్టొచ్చు.

ఆపరేషన్: 2 సెం.మీ. కన్నా ఎక్కువుండే రాళ్లకు కీహోల్ విధానంలో చిన్న రంధ్రం చేసి లోపలికి వెళ్లి రాయిని ముక్కలు చేయాల్సి ఉంటుంది. కిడ్నీలో మూత్రనాళం కలిసే చోట ఏర్పడే రాళ్లు (స్టాగ్‌హార్న్) కదలకుండా అక్కడే అతుక్కుపోతాయి. ఇలాంటివాటిని చిన్న కోతతో నెఫ్రోలిథాటమీ పద్ధతిలో ఆపరేషన్ చేసి తీస్తారు.

### నివారణ ఉత్తమం

నీళ్లు, ద్రవాలు ఎక్కువగా తీసుకునేలా చూడాలి.

కూల్‌డ్రింకుల వంటి వాటికి దూరంగా ఉంచటం మంచిది.

ఉప్పు, కొవ్వులు మితంగా తినేలా చూసుకోవాలి.

రోజూ తప్పకుండా ఆరుబయట ఆటలు ఆడేలా ప్రోత్సహించాలి.

రాళ్లు ఏర్పడే స్వభావం ఉన్న పిల్లలకు టమోటా, క్యాబేజీ, పాలకూర తక్కువగా ఇవ్వాలి.



కాజల్ అగర్వాల్ ఈ డ్రెస్ లో టెంపరేచర్ పెంచింది

# ఆ సినిమా తమన్నాకి లాభమే కానీ..?




సినిమాల్లోకి వచ్చి రెండు దశాబ్దాలు అవుతున్నా ఇప్పటికీ తమన్నా లీడ్ రోల్ ఛాన్స్ లు అందుకుంటుంది అంటే ఆమె టాలెంట్ ఏంటన్నది అర్థం చేసుకోవచ్చు. కెరీర్ లో ఒకప్పుడు స్టార్స్ తో నటించి సత్తా చాటిన తమన్నా కొన్నాళ్లు బాలీవుడ్ లో కూడా సందడి చేసింది. ఐత్ సౌత్ లో ఆమెకు ఉన్న ఫాలోయింగ్ వేరు. అందుకే ఇక్కడే సినిమాలు చేస్తూ వస్తుంది. సీనియర్ హీరోలతో జత కడుతూ అలరిస్తుంది మిల్కీ బ్యూటీ. ఐతే తమన్నా ఈమధ్యనే ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అశోక్ తేజ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాకు కథ, కథనం, డైరెక్షన్ సూపర్ విజన్ అన్నీ తానై ఉన్నాడు సంపత్ నంది. ఈ సినిమా నిర్మాణంలో కూడా అతను భాగమని తెలిసిందే. ఉన్నంతలో ఓదెల 2 మీద మంచి బజ్ ఏర్పరచడమే కాకుండా అలాంటి సినిమాలు ఇష్టపడే ఆడియన్స్ ని మెప్పించేలా చేశారు. ఐతే తమన్నా ఈ సినిమాను చేయడం వల్ల ఆమె ప్లస్సే అయినట్టుగా చెప్పొచ్చు. ఓదెల 2 కమర్షియల్ గా కూడా ఓకే అనిపించేసింది. సో తమన్నాతో ఇలాంటి ప్రయోగాలు చేయొచ్చు అనే విధంగా ఓదెల 2 తో ప్రూవ్ అయ్యింది. ఇప్పటివరకు తమన్నా ఇలా సోలోగా సింగిల్ హ్యాండెడ్ గా సినిమా అటెంప్ట్ చేయలేదు. ఈ తరహా కథలను ఒకప్పుడు అనుష్క చేసింది.. ఈమధ్య సమంత కూడా ఇలాంటి ప్రయత్నాలు చేసి మెప్పించింది. సో ఇప్పుడు తమన్నా కూడా డిఫరెంట్ కథలతో ఫిమేల్ సెంట్రిక్ సినిమాలు చేస్తే ప్రేక్షకులు ఆదరించేలా ఉన్నారు. ఎలాగు కంటెంట్ ఉన్న సినిమాలకు కాస్టింగ్ ఎవరన్నది చూడరు. అక్కడ కొత్త వాళ్లు ఉన్నా ఆడియన్స్ సినిమాను ఎంకరేజ్ చేస్తారు. అదే తమన్నా లాంటి హీరోయిన్ కంటెంట్ బేస్డ్ సినిమాలు చేస్తే తప్పకుండా ఆడియన్స్ యాక్సెప్ట్ చేస్తున్నారు. ఓదెల 2 వల్ల తమన్నాకి చాలా వరకు బెనిఫిటే జరిగింది. నెక్స్ట్ కూడా ఆమె ఇలాంటి కథలను చేసేందుకు డేర్ చేస్తుందని చెప్పొచ్చు.

సో కమర్షియల్ సినిమాలు, స్పెషల్ సాంగ్స్ మాత్రమే కాదు ఇక మీదట తమన్నా లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు బెటర్ ఆప్షన్ అవుతుందని చెప్పొచ్చు. ఇది తమన్నాకి మంచి లాభమే చేకూరేలా చేస్తుంది. ఓదెల 2 తర్వాత తమన్నా వేసే నెక్స్ట్ స్టెప్ ఏంటన్నది ఆమె ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



అనసూయ భరద్వాజ్ సొగసైన లుక్ మనందరినీ ఉర్రూతలూగించింది

# విశ్వంభర అదంత ఈజీ కాదంతే..?



మెగాస్టార్ చిరంజీవి వశిష్ట కాంబినేషన్ లో వస్తున్న విశ్వంభర సినిమా త్వరలో రిలీజ్ కాబోతుంది. యువి క్రియేషన్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో ఈ సినిమా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో త్రిష హీరోయిన్ గా నటిస్తుండగా ఎం.ఎం కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. ఐతే ఈ సినిమాను అసలైతే ఈ సంక్రాంతికే రిలీజ్ చేయాలని అనుకున్నారు కానీ అది కుదరలేదు. సమ్మర్ కైనా వస్తుందనుకున్న మెగా ఫ్యాన్స్ కి నిరాశ తప్పలేదు. మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే కానుకగా విశ్వంభర రిలీజ్ ఉంటుందని అంటున్నారు. అది కూడా అఫీషియల్ గా చెప్పలేదు. ఐతే విశ్వంభర సినిమా గ్రాఫిక్స్ కి ఎక్కువ టైం తీసుకుంటున్నారని తెలుస్తుంది. సినిమాలో వి.ఎఫ్.ఎక్స్ వర్క్ సినిమాకు చాలా ఇంపార్టెంట్ అనే కారణంతోనే కాస్త ఎక్కువ ఫోకస్ తో ఆ పనులు చేస్తున్నారట. ఐతే ఈమధ్య గ్రాఫిక్స్ తో కూడిన సినిమాల విషయంలో కూడా ఆడియన్స్ చాలా అబ్సర్వేట్ చేస్తున్నారు. ముఖ్యంగా హాలీవుడ్ సినిమాల్లో గ్రాఫిక్స్ ని కూడా చూసే వెసులు బాటు ఉంది కాబట్టి కచ్చితంగా విశ్వంభర సినిమాను వాటితో పోల్చే ఛాన్స్ ఉంటుంది. మరి విశ్వంభర టీం ఆ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు అన్నది చూడాలి. మెగాస్టార్ చిరంజీవి జగదేక వీరుడు అతిలోకసుందరి సినిమా రేంజ్ లో విశ్వంభర ని తెరకెక్కిస్తున్నారు. ఐతే ఈ సినిమా వచ్చి 30 ఏళ్ల పైన అవుతుంది సో ఇప్పుడు విశ్వంభరతో నెక్స్ట్ లెవెల్ టార్గెట్ పెట్టారని తెలుస్తుంది.

మెగాస్టార్ చిరంజీవి కూడా విశ్వంభర సినిమా మీద చాలా హోప్స్ తో ఉన్నట్టు అనిపిస్తుంది. ఈ సినిమా ఆయన పార్ట్ పూర్తి కాగా నెక్స్ట్ చేస్తున్న అనిల్ రావిపూడి సినిమా షూటింగ్ లో పాల్గొంటున్నారు చిరు. ఐతే విశ్వంభర రిలీజ్ ఎప్పుడు సినిమా ప్రమోషన్స్ ఎప్పుడు మొదలు పెడతారు అన్నది తెలియాల్సి ఉంది. త్రిష తో పాటు ఈ సినిమాలో మీనాక్షి చౌదరి, ఆషిక రంగనాథ్ లు కూడా ఇంపార్టెంట్ రోల్స్ లో నటిస్తున్నారని తెలుస్తుంది. విశ్వంభర సినిమా మరోసారి ఆడియన్స్ కి ఒక సూపర్ విజువల్ ట్రీట్ ఇచ్చేందుకు రాబోతుంది. ఈ సినిమాపై ఉన్న అంచనాలను అందుకుంటే మాత్రం పాన్ ఇండియా లెవెల్ లో సంచలనాలు క్రియేట్ చేస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.